# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 103 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | మంగళవారం 03 జూన్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 103 03-06-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-




**దేశంలో 4 వేల కరోనా కేసులు**

ఒక్కరోజులోనే నలుగురు మృతి

- మిగతా 2లో



## బనకచర్ల ప్రాజెక్ట్‌పై న్యూఢిల్లీలో

# ముగిసిన సమావేశం..

### కీలక అంశాలు ప్రస్తావన

న్యూఢిల్లీ జూన్ 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)


ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం - బనకచర్ల ప్రాజెక్టలపై ఉన్నతాధికారుల సమావేశం ముగిసింది. సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ ఉన్నతాధికారులతో ఏపీ అధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దాదాపు రెండు గంటల పాటు ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏపీ ఆర్థిక శాఖ కార్యదర్శి పియూష్ కుమార్, నీటిపారుదల శాఖ సలహాదారు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్ట్‌పై కేంద్ర ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు లేవనెత్తిన పలు సందేహాలకు ఏపీ అధికారులు సమాధానాలు ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ వల్ల రైతులకు అత్యధిక

- తరువాయి 2లో..

## కొల్లేరు ప్రజల సమస్యకు..

# మానవీయ కోణంలో పరిష్కారం

- కొల్లేరు అంశాలపై సీఎం చంద్రబాబు సమీక్ష
- పర్యావరణపరంగా కొల్లేరు కీలకమైన సరస్సు అని వెల్లడి
- అధికారులకు చంద్రబాబు కీలక ఆదేశాలు



అమరావతి జూన్ 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

పర్యావరణపరంగా కీలకమైన కొల్లేరు సరస్సును పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇదే సమయంలో ఆ ప్రాంతంలో ఉన్న ప్రజల సమస్యలను మానవీయ కోణంలో చూసి పరిష్కరించాల్సిన

- తరువాయి 2లో..





## తెలంగాణ పునర్నిర్మించే దిశగా

# అడుగులు వేస్తున్నాం..

### సిఎం రేవంత్

ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

పరేడ్ గ్రౌండ్ లో జాతీయ జెండా ఆవిష్కరించిన సిఎం రేవంత్‌రెడ్డి

భూభారతితో భూములకు రక్షణ కల్పిస్తున్నాం: సిఎం రేవంత్



హైదరాబాద్ జూన్ 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తెలంగాణ పునర్నిర్మించే దిశగా అడుగులు వేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు. సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం ప్రజలనుద్దేశించి సిఎం మాట్లాడారు. "సకల జనుల ఆకాంక్షలు నెరవేరిన రోజు.. రాష్ట్ర ప్రజల కలలు నిజం చేసిన సోనియా గాంధీకి కృతజ్ఞతలు. దశాబ్దాల పోరాటంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. పదేళ్ల ఆధిపత్యం తిరస్కరించి ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. మేము బాధ్యతలు స్వీకరించే నాటికి ఆర్థిక పరిస్థితి ఆగమాగమైంది. నిర్వీర్యమైన ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నాం. వ్యవస్థలను స్వతంత్రంగా

- తరువాయి 2లో..

## జూన్ 5న కోటి మొక్కలు

# నాటే బృహత్ కార్యక్రమం

- సీఎం చంద్రబాబు
- ఏపీలో కోటి మొక్కలు నాటే బృహత్ కార్యక్రమంపై
- సీఎం చంద్రబాబు సమీక్ష
- కలెక్టర్లు, మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని పిలుపు
- ప్రస్తుతం 30.5 శాతంగా ఉన్న పచ్చదనాన్ని ఏటా 1.5 శాతం పెంచాలని లక్ష్యం
- 2047 నాటికి రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం సాధించాలని నిర్దేశం



అమరావతి జూన్ 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్రంలో పచ్చదనాన్ని గణనీయంగా పెంచి, పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, జూన్ 5వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటే బృహత్ కార్యక్రమాన్ని చేపట్టాలని ఆయన అధికారులను

- తరువాయి 2లో..

# మావోయిస్టులకు భారీ షాక్...

## 2.5 టన్నుల పేలుడు పదార్థాలు స్వాధీనం

ఒడిశా-ఝార?ండ్ సరిహద్దులో భారీ సెర్చ్ ఆపరేషన్

విజయవంతంగా ముగిసిన ఐదు రోజుల ఉమ్మడి ఆపరేషన్

ఎలాంటి ఎదురుకాల్పులు లేకుండానే పేలుడు పదార్థాల స్వాధీనం



న్యూఢిల్లీ జూన్ 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఒడిశా-ఝార్ఖండ్ సరిహద్దుల్లో మావోయిస్టులు భారీ విధ్వంసానికి పన్నిన కుట్రను భద్రతా దళాలు భగ్నం చేశాయి. మావోయిస్టులు దాచిపెట్టిన సుమారు 2.5 టన్నులకు పైగా పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు ఓ సీనియర్ పోలీసు అధికారి వెల్లడించారు. ఈ భారీ ఆపరేషన్‌లో ఒడిశా రాష్ట్ర స్పెషల్ ఆపరేషన్ గ్రూప్ (ఎస్ఓజీ), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్), ఝార్ఖండ్ ఎలైట్ జాగ్వార్ ఫోర్స్, సుందర్‌గఢ్ డిస్ట్రిక్ట్ వాలంటరీ ఫోర్స్ (డీవీఎఫ్) కు చెందిన భద్రతా సిబ్బంది పాల్గొన్నారు. ఈ పేలుడు పదార్థాలను

- తరువాయి 2లో..

## జేఈఈ అడ్వాన్స్‌డ్

# టాపర్లు వీరే!

ఐఐటీ జేఈఈ అడ్వాన్స్‌డ్ 2025 ఫలితాలు విడుదల

ఢిల్లీ జోన్ రజిత్ గుప్తాకు దేశంలో మొదటి ర్యాంక్

రజిత్‌కు 360కి 332 మార్కులు

అమ్మాయిల్లో ఖరగ్‌పూర్ జోన్ దేవదత్తా మాఝీకి 16వ ర్యాంక్

పరీక్షకు హాజరైన 1,80,422 మందిలో 54,378 మంది క్వాలిఫై

మే 18న రెండు పేపర్లలో పరీక్ష నిర్వహణ



న్యూఢిల్లీ జూన్ 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

దేశంలోని ప్రఖ్యాత ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లలో ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) అడ్వాన్స్‌డ్ 2025 ఫలితాలు ఈరోజు, జూన్ 2, 2025న విడుదలయ్యాయి. ఈ ఏడాది పరీక్షల నిర్వహణ బాధ్యతను ఐఐటీ కాన్పూర్ చేపట్టింది. దేశవ్యాప్తంగా అత్యంత పోటీ ఉండే ఈ

- తరువాయి 2లో..

## ఏపీలో ఆర్థికలోటు, రెవెన్యూ లోటు..

# విపరీతంగా పెరిగాయి..

- చంద్రబాబు చెప్పుకునే అనుభవం రాష్ట్రానికి ఉపయోగపడిందేమీ లేదు జగన్ విమర్శలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర విమర్శలు
- తమ ఐదేళ్ల అప్పులో 44% కూటమి ప్రభుత్వం కేవలం ఏడాదిలోనే చేసిందని ఆరోపణ
- కాగ్, ఎంఓఎస్‌పీఐ గణాంకాలను ఉటంకిస్తూ ఆర్థిక నిర్వహణ వైఫల్యాలపై ధ్వజం



అమరావతి జూన్ 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబు తన దశాబ్దాల అనుభవం, పాలనాదక్షత గురించి గొప్పలు చెప్పుకుంటారని, కానీ ఆ అనుభవం రాష్ట్రానికి ఉపయోగపడిందేమీ లేదని విమర్శించారు. తమ ఐదేళ్ల పాలనలో చేసిన మొత్తం అప్పులో 44 శాతానికి సమానమైన రుణాన్ని ప్రస్తుత ప్రభుత్వం కేవలం ఏడాది కాలంలోనే తీసుకుందని ఆరోపించారు. ఈ ఏడాది కాలంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి గానీ, సంక్షేమ కార్యక్రమాలు గానీ చేపట్టకుండానే ఇంత భారీగా అప్పులు చేయడంపై ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ ఆర్థిక నిర్వహణలో అసమర్థత కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని జగన్ పేర్కొన్నారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్), జాతీయ గణాంక కార్యాలయం (ఎంఓఎస్‌పీఐ) విడుదల చేసిన గణాంకాలే ఇందుకు నిదర్శనమని తెలిపారు. ఈ గణాంకాలు ప్రస్తుత ప్రభుత్వ అసమర్థ ఆర్థిక విధానాలను స్పష్టం చేస్తున్నాయని

- తరువాయి 2లో..

https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

# సంపాదకీయం

## అవార్డులూ అవమానాలూ

”విడుస్తున్న పొద్దు మీద గడుస్తున్న జాలమా పేరు పురస్కారమా!” అంటూ వ్యంగ్య కవితోక్తిని విసిరాడు ఘకూర్ కవి. నిజంగానే అవార్డుల పేరుతో ఆ పేరును అవమానిస్తున్నారు కదా! అనే భావం కలుగుతున్నది. గాంధీ పేరును బ్రాందీ షాపునకు పెట్టుకున్నట్లుగా కనపడుతున్నది. ఒక వ్యక్తిని గౌరవించడమంటే అతని వ్యక్తిత్వాన్నీ, ఆలోచనను, ఆశయాన్నీ గౌరవించడమే, కానీ కేవలం పేరును కాదు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ పేరున సినిమాలకు, నటులకు, కళాకారులకు అవార్డులు ప్రకటించింది. దీనిపై అనేక రకాల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అసలు సినిమా వాళ్లకు పురస్కారాలివ్వడానికి గద్దర్ పేరును వాడుకోవడమే కాంట్రాస్ట్‌గా ఉన్నది. ఇప్పుడు విమర్శలు రావడానికి అదేకారణం. ఎందుకంటే గద్దర్ అనగానే మనకు సినిమా గుర్తురాదు. సినిమా నటులూ గుర్తుకురారు. పంచెకట్టి, గొంగడి భుజానేసుకుని ప్రజల బాధలను, గాధలను గానం చేస్తున్న రూపం, చైతన్యాన్ని రేకెత్తిస్తున్న పాట గుర్తుకొస్తాయి. మరీ ముఖ్యంగా ఆధిపత్యాన్ని ధిక్కరించే గొంతుక ధ్వని వినిపిస్తుంది. గద్దర్ పేరు సమకూర్చుకున్న అర్థం అది. అంతేకాని ఆయనను ఇంకో రకంగా ఊహించలేము. గద్దరు సినిమాలో నటించాడు. అందులోనూ జనగానమే చేశాడు.

”బండెనక బండికట్టి పదహారు బండ్లు కట్టి ఏ బండ్లో వస్తవు కొడుకో, నైజాము సర్కరోడా’%ొ% అని మాభూమి సినిమాలో గద్దరు గొంతుక, నటన నాటి జమీందారుల, దేశముఖ్‌లపై పేలుతున్న గీతంలా కనపడతాడు. అట్లాంటి గద్దర్ పేరు మీద ఇచ్చే అవార్డు, నాటి సాయుధ తెలంగాణ పోరాటాన్ని వక్రీకరించి, మత విద్వేషంతో జరిగిన పోరాటంగా చూపిన ‘రజాకార్’ చిత్రానికి చరిత్ర వారసత్వ అవార్డుగా ప్రకటించడం ప్రజా సాంస్కృతిక రంగంలో ఉన్న ప్రతివారికీ అనుచిత నిర్ణయమని ఆగ్రహం తెప్పిస్తున్నది. గద్దర్ బతికున్నపుడు రాహుల్ గాంధీని కలవడానికి కారణం, దేశంలో మతతత్వ శక్తులను ఎదుర్కొనేందుకు మరింత బలమైన ఉద్యమాలకు పూనుకోవాలన్న ఉద్దేశ్యమే అందులో ఉంది. కానీ ఈ సినిమా మత విద్వేషాన్ని పెంచేలా తీసారు. చరిత్రను వక్రీకరించిన సినిమాకు గద్దర్ పేరుతో అవార్డు ఇవ్వడం గద్దర్ ఆశయాలకే అవమానకరమని, ప్రభుత్వానికీ అప్రతిష్టకరమని ప్రజా సాంస్కృతిక కేంద్రం ప్రకటించింది. అసలు ఈ అవార్డులు, ముఖ్యంగా ప్రభుత్వాలు ఇచ్చే అవార్డులు ఆయన పేరు మీద ఇవ్వటం సరి అయినదేనా? గతంలో గద్దర్ పాడిన ‘నీ పాదం మీద పుట్టుమచ్చనై చెల్లెమ్మా’ పాటకు, ‘పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా’ పాటకూ నంది అవార్డులొస్తే, నా ఆదర్శాలకు ఈ అవార్డులు వ్యతిరేకమని తిరస్కరించి తీసుకోలేదు. ఇక గద్దర్ అవార్డులు పొందిన నటులు, దర్శకులు, నిర్మాతలు ఎవరైనా కానీ కలెక్షన్లు, ఆదాయాలు, లాభాలు తప్ప, గద్దర్ కళా దృష్టి ఈషన్మాత్రమూ లేనివాళ్లే. గద్దర్ పేర ఇస్తున్నపుడు కనీసంగా, కుటుంబ కథా చిత్రాలు, సామాజిక ప్రయోజనం కలిగిన చిత్రాలకు ఇస్తామన్న ఒక గిరిగీతన్నా ఉంటే బాగుండేది. ఏ మాత్రం సామాజిక ప్రయోజనం లేని కల్కి సినిమా, స్మగ్లర్ పుష్పరాజ్ నటనకు రావటం గద్దర్ అభిమానులకు సహించడం లేదు.

ప్రజా కవి గద్దర్ ఆలోచనలు, ఆయన ఆచరణకు నేటి సినిమాలు పూర్తి భిన్నమైనవి. వ్యతిరేకం కూడా. ఆయనపై అభిమానాన్ని చాటుకోవాలంటే ఆ పేరుతో ఒక జానపద పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. లేదా ప్రజా కళలను, జయధీర్ గారు చేస్తున్న ఆద్య కళల అభివృద్ధికి ఒక సంస్థను ఏర్పాటు చేయవచ్చు. ప్రజా కళలను నిర్వహిస్తున్న వారికి గద్దర్ పేరున పురస్కారాలూ ఇవ్వవచ్చు. అంతేకాని ఆ పేరుకు వెనకున్న ఆలోచనను తిరస్కరించే మినహాయించే పని చేస్తే అవమానించినట్లే అవుతుంది కదా! అయితే జ్యూరీ ప్రకటించిన అన్ని సినిమాలూ, నటులూ అర్హమైనవి కావు అని అనటం లేదు. కొన్ని మంచివి కూడా ఉన్నాయి. కానీ చెడు ఎక్కువ ప్రభావితం చేస్తుంది. నిజానికి తక్కువ బడ్జెట్‌లో తీసే చిత్రాలు, చిన్న సినిమాలే మంచి సినిమాలుగా ఉన్నాయి. అట్లాంటి వాటిని ప్రోత్సహించడం కూడా చేయాలి. ప్రజాకవి కాళోజీపై తీసిన చిత్రానికి థియేటర్లే దొరకలేదు. దానికి ఈ అవార్డులు వచ్చిన భారీ బడ్జెట్ చిత్రాలే కారణం. కాబట్టి చిన్న చిత్రాలకు థియేటర్లను ఇవ్వట పెద్ద ప్రోత్సాహకమే అవుతుంది.

అధికారమే పరమావధిగా పని చేస్తున్న రాజకీయాలకు, స్వార్థ రాజకీయ నాయకులకు ప్రజా కళాకారులను, కళలను, వారి అవసరార్థమై వాడుకోవడమే తప్ప, వారి ఆలోచనలను, ఆశయాలను గౌరవించదు అనే దానికి ఇదో ఉదాహరణ. ఉద్యమ కళాకారుల్ని సాంస్కృతిక సారథి పేర ఉద్యోగులుగా మార్చి తమ రాజకీయ ప్రచారానికి వాడుకున్నది. ప్రజా కళాకారులను ఆదుకోవాలి తప్ప అదుపులో ఉంచుకోవాలనుకోవటం తగదు. అందుకని ఇప్పటికైనా ప్రభుత్వం అవార్డుల జ్యూరీ కమిటీకి కొన్ని నియమాలతో మార్గనిర్దేశనం చేయాలి. ప్రజా కళాకారుల గౌరవాన్ని ఇనుమడింపచేయాలి.

# దేశంలో 4 వేల కరోనా కేసులు

### ఒక్కరోజులోనే నలుగురు మృతి



న్యూఢిల్లీ జూన్ 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)
దేశంలో కరోనా కేసులు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. సోమవారం ఉదయం 8 గంటల సమయానికి దేశవ్యాప్తంగా 3,961 కోవిడ్ కేసులు నమోదయ్యాయని కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ వెల్లడించింది. ఆదివారంనాటికంటే.. సోమవారం నాటికి 203 కొత్త కరోనా నమోదయ్యాయని ఆరోగ్యమంత్రిత్వశాఖ తెలిపింది. కరోనావల్ల ఒక్క ఆదివారం రోజే ఢిల్లీ, తమిళనాడు, మహారాష్ట్ర, కేరళ వంటి రాష్ట్రాల్లో నలుగురు చనిపోయారు. ఈ ఏడాది జనవరి నుంచి కరోనావల్ల 32 మంది చనిపోయారని ఆరోగ్య మంత్రిత్వశాఖ లెక్కలు తెలిపాయి. ప్రస్తుతం అత్యధికంగా కోవిడ్ కేసులు దేశ రాజధాని ఢిల్లీలో 483, కేరళలో 1,435, మహారాష్ట్ర 506, పశ్చిమబెంగాల్ 331 కేసులు నమోదయ్యాయి. కాగా కోవిడ్ కేసుల వల్ల తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కేంద్ర ఆరోగ్య, ఆయుష్ సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్ సూచించారు. ముఖ్యంగా మౌలిక సదుపాయాలైన ఆక్సిజన్ ప్లాంట్స్, ఐసియు బెడ్స్ వంటి వాటిపై సమీక్షించినట్లు ఆయన తెలిపారు. కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో చిన్నారులు జ్వరం, జలుబు, దగ్గు వంటి లక్షణాలు ఉంటే వారిని వెంటనే చికిత్స కోసం ఆసుపత్రికి తరలించాలని, డాక్టర్ చెప్పిన విధంగా సంరక్షణ చర్యలు తీసుకోవాలని కర్ణాటక ఆరోగ్య మంత్రిత్వశాఖ ప్రభుత్వ ప్రయివేటు స్కూళ్లకు సర్క్యులర్ జారీ చేసింది.

## బనకచర్ల ప్రాజెక్ట్‌పై న్యూఢిల్లీలో ముగిసిన సమావేశం..

మేలు జరుగుతుందని ప్రభుత్వం భావిస్తుంది. అలాగే పలు ప్రాంతాలకు సాగు, తాగు నీరు సైతం అందించ వచ్చని ప్రభుత్వం చెబుతుంది. ఈ బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల ముఖ్యంగా రాయలసీమ జిల్లాలకు అత్యధిక లబ్ది చేకూరనుంది. వీటితో పాటు ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు సైతం నీటి సమస్య తీరనుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. దాదాపు 80 లక్షల మంది ప్రజలకు ఈ ప్రాజెక్ట్ వల్ల ఉపయోగం కలగనుందని పేర్కొంటుంది. ఈ నేపథ్యంలో ఈ బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల గోదావరి వరద నీటిని రాయలసీమ బేసిన్‌కు తరలించడం వల్ల కలిగే లాభాలను కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శికి ఏపీ అధికారులు వివరించారు. ఈ ప్రాజెక్ట్‌పై తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభ్యంతరాల గురించి కేంద్ర ఆర్థిక శాఖ ఉన్నతాధికారులకు ఏపీ అధికారులు వివరించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ గురించి ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం చంద్రబాబు.. తన ఢిల్లీ పర్యటనలో భాగంగా వివరించారు. అలాగే ఈ ప్రాజెక్ట్‌పై జలవనరుల శాఖ మంత్రికి సీఎం చంద్రబాబు లేఖ రాశారు. నదులు అనుసంధానంతోపాటు దేశంలో అనేక ప్రాజెక్టులు చేపడుతున్న వేళ.. రాయలసీమలోని జిల్లాలకు బనకచర్ల ద్వారా నీరు అందాలని తమ ప్రభుత్వం భావిస్తుందని ఆ లేఖలో స్పష్టం చేశారు. గోదావరి వరద నీటిని సముద్రంలోకి వృధాగా పంపే కంటే.. బనకచర్ల ద్వారా రాయలసీమతోపాటు ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు పంపడం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని ఏపీ ప్రభుత్వ స్పష్టం చేస్తోంది. ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌ను రూ. 81 వేల కోట్లతో ఏపీ ప్రభుత్వం చేపట్టనున్న సంగతి తెలిసిందే.

## మానవీయ కోణంలో పరిష్కారం

అవసరం ఉందని తెలిపారు. కొల్లేరుపై కోర్టు తీర్పులు, నిబంధనలు, కేంద్ర సంస్థల ఆదేశాలు, స్థానిక పరిస్థితులు, పర్యావరణ, కాంటూరు అంశాలపై సీఎం చంద్రబాబు సచివాలయంలో నేడు సమీక్షించారు. కొల్లేరు పరిధిలో మూడు లక్షల మంది ప్రజలు ఉన్నారు. కొల్లేరు కాంటూరు పరిధి అంశంలో చాలా కాలంగా వీరు సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీరి సమస్య పరిష్కారం కోసం 2014 నుంచి 2019 మధ్య నాటి తెలుగుదేశం ప్రభుత్వం చాలా ప్రయత్నాలు చేసింది. ఇందులో భాగంగా 2018లో నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములను కొల్లేరు పరిధి నుంచి మినహాయించి కొత్త సరిహద్దులను నిర్ధారించాలని చెప్పింది. ఈ మేరకు సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి సిఫారసు కూడా చేసింది. అయితే దీనిపై కొందరు అభ్యంతరాలు చెప్పడంతో రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని కోరింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదు. కొల్లేరు సమస్య పరిష్కారంపై పట్టుదలగా ఉన్న కూటమి ప్రభుత్వం దీనిపై దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఆ ప్రాంతం ఎమ్మెల్యేలతో సమీక్ష చేశారు.

**కాలుష్య ప్రక్రియకు అడ్డుకట్ట పడాలి**

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...‘కొల్లేరు కాలుష్య కాసారం కాకుండా చూడాలి. కొల్లేరులోకి వెళుతున్న డ్రైన్ వాటర్‌కు ట్రీట్మెంట్ జరగాలి. విచ్చల విడిగా డ్రైన్లు వదిలేసి కొల్లేరును కాలుష్యమయం చేసే ప్రక్రియకు బ్రేక్ పడాలి. డ్రైన్‌లో పూడికలు తొలగించాలి. నీరు సులువుగా వెళ్లే అవకాశం కల్పించాలి. కొల్లేరు నుంచి నీటిని సముద్రంలోకి తీసుకువెళ్లే ఉప్పుటేరు అక్రమణలను తొలగించాలి. ఉప్పుటేరు పూడిక తీసి, ఆక్రమణలు తొలగించి నీరు సముద్రంలోకి వెళ్లేలా చేయాలి. అవుట్ లెట్లు పూర్తిగా క్లియర్ చేయాలి. ఈ పనులకు అవసరమైన అంచనాలు రూపొందించి పనులు ప్రారంభించాలి” అని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కొల్లేరు రైతుల సమస్యలపై మాట్లాడుతూ.... “కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి. కాంటూరు సమస్య నేపథ్యంలో ముందుగా వీరికి న్యాయం జరిగేలా చూడాలి. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను సీఈసీని, సుప్రీంకోర్టు ముందు ఉంచి వారిని ఒప్పించాలి. పక్షులు, పర్యావరణంతో పాటు ప్రజలకు కూడా న్యాయం జరిగేలా కార్యాచరణ ప్రారంభించాలి” అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ సమీక్షకు చీఫ్ సెక్రటరీ విజయానంద్‌తో పాటు అధికారులు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, ధర్మరాజు, చింతమనేని ప్రభాకర్ హాజరయ్యారు.

## తెలంగాణ పునర్నిర్మించే దిశగా అడుగులు వేస్తున్నాం..

పనిచేసేలా చేశాం. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే మా అజెండా” సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

**భూభారతితో భూములకు రక్షణ కల్పిస్తున్నాం: సిఎం రేవంత్**

భూభారతితో వ్యవసాయ భూములకు రక్షణ కల్పిస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేశామన్నారు. 8 నెలల్లో 25.35 లక్షల మంది రైతులకు రూ.20,617 కోట్లు రుణమాఫీ చేశామని తెలిపారు. రైతు భరోసా కింద రైతులకు ఎకరాకు రూ.12 వేలు ఇస్తున్నామని.. అలాగే, భూమిలేని వ్యవసాయ రైతు కూలీల కుటుంబానికి ఏడాదికి రూ.12 వేలు ఇస్తున్నామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో డిఎస్సి ప్రకటించి 10 వేల మందికి పైగా ఉపాధ్యాయులను నియమించామని సిఎం పేర్కొన్నారు. ఉద్యోగ నియామకాలకు సంబంధించి జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి అమలు చేస్తున్నామని తెలిపారు. అలాగే, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని చెప్పారు. 27 ఎకరాల్లో రూ.2,700 కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి భవనాలను నిర్మిస్తున్నామని సిఎం రేవంత్ అన్నారు.

**తెలుగు ప్రజలు, తెలుగు జాతి ఒక్కటే %-% చంద్రబాబు**

ఏపీ సీఎం చంద్రబాబు ‘ఎక్స్’ (ట్విట్టర్) వేదికగా తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు రాష్ట్రాలుగా వేరైనా తెలుగు ప్రజలు, తెలుగు జాతి ఒక్కటే. తెలుగువారు ఎక్కడున్నా సమున్నతంగా ఎదగాలన్నదే తన ఆకాంక్ష అని ఆయన ట్వీట్ చేశారు. “తెలుగు రాష్ట్రాలుగా వేరైనా తెలుగు ప్రజలు, తెలుగు జాతి ఒక్కటే. తెలుగువారు ఎక్కడున్నా సమున్నతంగా ఎదగాలన్నదే నా ఆలోచన, ఆకాంక్ష. 11వ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్న తెలంగాణ ప్రజలకు నా శుభాకాంక్షలు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో జీవించాలని, అభివృద్ధి పథంలో సాగాలని కోరుకుంటున్నాను. రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో పోటీపడుతూ వికసిత్ భారత్-2047 నాటికి అగ్రస్థానానికి చేరుకోవాలని, తెలుగు జాతి తిరుగులేని శక్తిగా నిలవాలని.. ఇందులో ప్రతి తెలుగు పౌరుడు భాగస్వామి కావాలని ఆకాంక్షిస్తున్నాను” అని చంద్రబాబు తన ‘ఎక్స్’ పోస్టులో ఆకాంక్షించారు.

**నాలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన నేల తెలంగాణ: పవన్ కల్యాణ్**

**తనకు పునర్జన్మను, జనసేన పార్టీకి జన్మనిచ్చిన నేల తెలంగాణ అని పేర్కొన్న పవన్**

తెలంగాణ ప్రజలకు ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో ‘ఎక్స్’ (గతంలో ట్విట్టర్) వేదికగా జనసేనాని పోస్ట్ పెట్టారు. తనలో ఉద్యమ స్ఫూర్తిని, జనసేన పార్టీకి జన్మనిచ్చిన నేల తెలంగాణ అని పవన్ పేర్కొన్నారు. “జనసేన పార్టీకి జన్మనిచ్చిన నేల, నాకు పునర్జన్మను ఇచ్చిన నేల, నాలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన నేల, నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ దాశరథి కృష్ణమాచార్య కీర్తించిన నేల నా తెలంగాణ. మూడున్నర కోట్ల ప్రజల ఆశలు, ఆకాంక్షలకు, దశాబ్దాల పోరాటాలకు ప్రతిరూపంగా... విద్యార్థులు, యువత బలిదానాలతో ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ. రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా అన్ని రంగాలలో సంక్షేమాభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని, ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను” అని పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.

## జూన్ 5న కోటి మొక్కలు నాటే బృహత్ కార్యక్రమం

ఆదేశించారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు, మంత్రులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు చురుగ్గా పాల్గొనాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. విద్యాసంస్థలు, వైద్యశాలలు, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాలతో పాటు బస్ స్టేషన్లు, రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటి, వాటి సంరక్షణకు ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. “గత ఏడాది రాష్ట్రంలో పచ్చదనం 29 శాతం ఉండగా, ఈ ఏడాది అది 30.5 శాతానికి పెరిగింది. ఇది హర్షణీయం,” అని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో ఉద్యానవనాల సాగు, అటవీ ప్రాంత విస్తరణతో కలిపి 2033 నాటికి పచ్చదనాన్ని 37 శాతానికి, 2047 నాటికి 50 శాతానికి చేర్చడమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రతి ఏటా కనీసం 1.5 శాతం మేర పచ్చదనం పెరిగేలా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించే బాధ్యత కూడా అందరూ తీసుకోవాలని, అప్పుడే రాష్ట్రం ఆహ్లాదకరంగా పచ్చదనంతో కళకళలాడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. సీఆర్డీఏ పరిధిలోని అటవీ ప్రాంతంతో సహా మొత్తం పచ్చదనంపై శాటిలైట్ల సహాయంతో స్పష్టమైన సమాచారం సేకరించాలని, నాటిన ప్రతీ మొక్కకూ జియో ట్యాగింగ్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందించేందుకు, అవసరమైతే సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యం తీసుకునేలా ఒక విధానాన్ని రూపొందించాలని సూచించారు. ముఖ్యంగా అమరావతి పరిధిలోని అన్ని రిజర్వ్ అటవీ ప్రాంతాలను జపాన్ మియావకీ పద్ధతిలో అభివృద్ధి చేసి, రాబోయే మూడేళ్లలో స్పష్టమైన ఫలితాలు కనిపించాలని చంద్రబాబు అధికారులకు తెలిపారు. ఈ చర్యల ద్వారా రాష్ట్రాన్ని హరిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు.

## మావోయిస్టులకు భారీ షాక్...

ఒక రాతి క్వారీకి తరలిస్తున్న సమయంలో మావోయిస్టులు వాటిని దోచుకున్నారన్న పక్కా సమాచారంతో ఈ ఉమ్మడి ప్రత్యేక ఆపరేషన్‌ను చేపట్టారు. ఈ పేలుడు పదార్థాలు మావోయిస్టుల చేతిలో ఉంటే తీవ్ర కల్లోలం సృష్టించే ప్రమాదం ఉందని భావించిన భద్రతా దళాలు, మే 28వ తేదీన ఈ సెర్చింగ్ ఆపరేషన్‌ను ప్రారంభించాయి. ఐదు రోజుల పాటు అటవీ ప్రాంతంలో జల్లెడ పట్టిన బలగాలు, చివరకు మావోయిస్టులు రహస్యంగా నిల్వ ఉంచిన 2.5 టన్నుల పేలుడు పదార్థాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నాయి. అయితే, ఈ సెర్చింగ్ ఆపరేషన్ సమయంలో భద్రతా దళాలకు మావోయిస్టులు ఎవరూ తారసపడలేదు. దీనితో ఎటువంటి ఎదురుకాల్పులు జరగకుండానే ఈ ఆపరేషన్ ప్రశాంతంగా ముగిసింది. స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాలను భారీ భద్రత నడుమ సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు తెలిపారు.

## జేఈఈ అడ్వాన్స్‌డ్ టాపర్లు వీరే!

ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షకు లక్షల మంది విద్యార్థులు పోటీ పడ్డారు. ఈ ఏడాది మే 18న రెండు పేపర్లలో జరిగిన ఈ పరీక్షకు మొత్తం 1,80,422 మంది విద్యార్థులు హాజరు కాగా, వారిలో 54,378 మంది అభ్యర్థులు అర్హత సాధించినట్లు ఐఐటీ కాన్పూర్ ప్రకటించింది. ఐఐటీ ఢిల్లీ జోన్‌కు చెందిన రజిత్ గుప్తా కామన్ ర్యాంక్ లిస్ట్ (సీఆర్ఎల్)లో మొదటి ర్యాంకును కైవసం చేసుకున్నారు. రజిత్ మొత్తం 360 మార్కులకు గాను 332 మార్కులు సాధించి సత్తా చాటారు. అమ్మాయిల విభాగంలో ఐఐటీ ఖరగ్‌పూర్ జోన్‌కు చెందిన దేవదత్తా మాఝీ ప్రథమ స్థానంలో నిలిచారు. ఆమె 312 మార్కులతో సీఆర్ఎల్‌లో 16వ ర్యాంకును దక్కించుకున్నారు. వీరితో పాటు వివిధ కేటగిరీలలో కూడా టాపర్లు తమ ప్రతిభను కనబరిచారు. దేశవ్యాప్తంగా రెండు పేపర్లలో కలిపి అత్యధిక మార్కులు సాధించిన టాప్ టెన్ ర్యాంకర్లలో కొందరు వీరే: రజిత్ గుప్తా %-% 332 మార్కులు (ఐఐటీ ఢిల్లీ జోన్) సాక్షమ్ జిందాల్ %-% 332 మార్కులు (ఐఐటీ ఢిల్లీ జోన్), మాజిద్ ముజాహిద్ హుస్సేన్ %-% 330 మార్కులు (ఐఐటీ బాంబే జోన్), పార్థ్ మందార్ వార్తక్ %-% 327 మార్కులు (ఐఐటీ బాంబే జోన్), ఉజ్వల్ కేసరి %-% 324 మార్కులు (ఐఐటీ ఢిల్లీ జోన్), అక్షత్ కుమార్ చౌరాసియా %-% 321 మార్కులు (ఐఐటీ కాన్పూర్ జోన్), సాహిల్ ముఖేష్ దేవ్ %-% 321 మార్కులు (ఐఐటీ బాంబే జోన్), దేవేష్ పంకజ్ భయ్యా %-% 319 మార్కులు (ఐఐటీ ఢిల్లీ జోన్), వివిధ ఐఐటీ జోన్ల నుంచి టాప్ 500 ర్యాంకుల్లో నిలిచిన అభ్యర్థుల వివరాలు కూడా విడుదలయ్యాయి. ఇవి ఆయా ప్రాంతాల్లోని విద్యా ప్రమాణాలు, పోటీ తీవ్రతను సూచిస్తున్నాయి. అలాగే, ప్రతి ఐఐటీ జోన్ నుంచి అత్యధిక ర్యాంకులు సాధించిన మహిళా అభ్యర్థుల జాబితాను కూడా విడుదల చేశారు. ఇది ఇంజనీరింగ్ రంగంలో మహిళల పెరుగుతున్న ప్రాతినిధ్యాన్ని, ప్రతిభను తెలియజేస్తోంది. సబ్జెక్టుల వారీగా, మొత్తం మీద నిర్దేశిత కనీస కటాఫ్ మార్కులు సాధించిన అభ్యర్థులను మాత్రమే ర్యాంకుల జాబితాలో చేర్చినట్లు అధికారులు తెలిపారు. వివిధ కేటగిరీలకు సంబంధించిన కనీస కటాఫ్ మార్కుల వివరాలను కూడా విడుదల చేశారు.

## ఏపీలో ఆర్థికలోటు, రెవెన్యూ లోటు.. విపరీతంగా పెరిగాయి..

వ్యాఖ్యానించారు. స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ)లో ఆర్థిక లోటు గతంలో 4.08 శాతం ఉండగా, అది ఇప్పుడు 5.12 శాతానికి పెరిగిపోయిందని తెలిపారు. అదేవిధంగా, జీఎస్‌డీపీలో రెవెన్యూ లోటు 2.65 శాతం నుంచి ఏకంగా 3.61 శాతానికి ఎగబాకిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కరోనా మహమ్మారి వంటి ఎలాంటి ప్రతికూల పరిస్థితులు లేనప్పటికీ, రాష్ట్ర అప్పులు జీఎస్‌డీపీలో ఏకంగా 35.64 శాతానికి చేరడం ఆందోళనకరమని అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం సమీకరించిన రుణాలలో కేవలం 23.49 శాతం మాత్రమే మూలధన వ్యయం కోసం కేటాయించారని, తమ హయాంలో ఇది 33.25 శాతంగా ఉండేదని జగన్ గుర్తుచేశారు. చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాల వల్ల రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి వెళుతోందని జగన్ ఆరోపించారు. అభివృద్ధి, సంక్షేమం పేరుతో ప్రజలను మభ్యపెడుతూ, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని, ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని, లేకపోతే రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# ఏమిటీ యూఏఈ గోల్డెన్ వీసా?

## భారతీయులు దరఖాస్తు చేసుకోవచ్చా?

- యూఏఈ పదేళ్ల కాలపరిమితితో గోల్డెన్ వీసా జారీ
- పెట్టుబడిదారులు, నిపుణులు, విద్యార్థులకు గొప్ప అవకాశం
- రియల్ ఎస్టేట్ పెట్టుబడితో వీసా పొందేందుకు సులువైన పద్ధతి
- భారతీయులు ఈ వీసాను ఎక్కువగా అందుకుంటున్న వారిలో ముందున్నారు
- స్థానిక స్పాన్సర్ అవసరం లేకుండా యూఏఈలో నివసించే వెసులుబాటు
- కుటుంబ సభ్యులను స్పాన్సర్ చేసుకునే సౌకర్యం కూడా లభ్యం




యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందిస్తున్న గోల్డెన్ వీసా, ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా భారతీయులకు సరికొత్త అవకాశాల ద్వారాలు తెరుస్తోంది. పదేళ్ల కాలపరిమితితో జారీ చేసే ఈ దీర్ఘకాలిక నివాస వీసా, యూఏఈలో స్థిరపడాలనుకునే వారికి, వ్యాపారాలు విస్తరించాలనుకునే వారికి ఒక వరంలా మారింది. స్థానిక స్పాన్సర్ అవసరం లేకుండా స్వేచ్ఛగా నివసించే, పనిచేసుకునే వెసులుబాటు కల్పిస్తుండటంతో దీనికి ఆదరణ అనూహ్యంగా పెరుగుతోంది.

**గోల్డెన్ వీసా అంటే ఏమిటి? దాని ప్రయోజనాలు**

యూఏఈ గోల్డెన్ వీసా అనేది ఒక దీర్ఘకాలిక నివాస అనుమతి పత్రం. ఇది పొందినవారు యూఏఈలో పదేళ్లపాటు నివసించవచ్చు, సొంతంగా వ్యాపారాలు నిర్వహించుకోవచ్చు లేదా ఉద్యోగాలు చేసుకోవచ్చు. దీనికోసం స్థానికులెవరైనా స్పాన్సర్‌గా ఉండాల్సిన అవసరం లేదు. ఈ వీసా హోల్డర్లు తమ కుటుంబ సభ్యులను (భార్య/భర్త, పిల్లలు) కూడా స్పాన్సర్ చేయవచ్చు. కొన్ని సందర్భాల్లో ఇంటి పనివారిని కూడా స్పాన్సర్ చేసుకునే అవకాశం ఉంటుంది. ఎక్కువ కాలం విదేశాల్లో ఉన్నప్పటికీ తమ నివాస హోదాపై ఎలాంటి ప్రభావం పడకపోవడం, యూఏఈకి స్వేచ్ఛగా వచ్చి వెళ్లే సౌలభ్యం దీని ప్రత్యేకతలు. పన్నుల పరంగా అనుకూలమైన వాతావరణం, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలున్న దుబాయ్ వంటి నగరాల్లో దీర్ఘకాలిక వ్యాపార ప్రణాళికలు, ఆస్తి యాజమాన్యం, స్థిరమైన జీవనశైలికి ఇది ఎంతగానో దోహదపడుతుంది.

**ఎవరెవరు దరఖాస్తు చేసుకోవచ్చు?**

గోల్డెన్ వీసా కోసం వివిధ వర్గాల వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రధానంగా పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు, నైపుణ్యం కలిగిన వృత్తి నిపుణులు (డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు వంటివారు), ప్రతిభావంతులైన విద్యార్థులు, గ్రాడ్యుయేట్లు, నెలకు 30,000 దిర్హామ్‌లు లేదా అంతకంటే ఎక్కువ సంపాదిస్తున్న అధిక ఆదాయ వర్గాల వారు అర్హులు. వీరితో పాటు కళాకారులు, రచయితలు వంటి సృజనాత్మక రంగాల వారికి, ఇటీవల నిర్దిష్ట ప్రమాణాల మేరకు కంటెంట్ క్రియేటర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు కూడా ఈ జాబితాలో చోటు కల్పించారు. ప్రతి కేటగిరీకి ప్రత్యేక అర్హతా నిబంధనలు ఉన్నప్పటికీ, రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడి ద్వారా వీసా పొందడం అనేది అత్యంత ప్రజాదరణ పొందిన, సులువైన మార్గాలలో ఒకటిగా నిలుస్తోంది.

**దరఖాస్తు ప్రక్రియ ఎలా ఉంటుంది?**

అర్హత కలిగిన ఆస్తిని కొనుగోలు చేసిన తర్వాత, ముందుగా దాని యాజమాన్యాన్ని రిజిస్టర్ చేయించుకుని, దుబాయ్ ల్యాండ్ డిపార్ట్‌మెంట్ లేదా సంబంధిత ఎమిరేట్‌లోని భూ అధికార సంస్థ నుంచి టైటిల్ డీడ్ (హక్కు పత్రం) పొందాలి. ఆ తర్వాత, ల్యాండ్ డిపార్ట్‌మెంట్ ద్వారా గానీ, జనరల్ డైరెక్టరేట్ ఆఫ్ రెసిడెన్సీ అండ్ ఫారినర్స్ అఫైర్స్ (నివాస, విదేశీ వ్యవహారాల జనరల్ డైరెక్టరేట్) ద్వారా గానీ, లేదా దుబాయ్ రెస్ట్ వంటి స్మార్ట్ యాప్‌ల ద్వారా గోల్డెన్ వీసా కోసం దరఖాస్తు సమర్పించాలి. అనంతరం వైద్య పరీక్షలు (మెడికల్ ఫిట్‌నెస్ టెస్ట్) చేయించుకోవడం, ఎమిరేట్స్ ఐడీ కోసం నమోదు చేసుకోవడం వంటి లాంఛనాలను పూర్తి చేయాల్సి ఉంటుంది. అన్నీ సక్రమంగా ఉన్నాయని నిర్ధారించుకున్న తర్వాత, పదేళ్ల కాలపరిమితితో కూడిన గోల్డెన్ వీసా జారీ చేయబడుతుంది. అర్హతా ప్రమాణాలను కొనసాగించినంత కాలం దీనిని పునరుద్ధరించుకోవచ్చు.

**భారతీయులు, ఇతర ప్రవాసులకు ప్రాముఖ్యత**

భారతీయ నిపుణులు, వ్యాపారవేత్తలు, పెట్టుబడిదారులకు యూఏఈ అత్యంత ఆకర్షణీయమైన గమ్యస్థానాల్లో ఒకటిగా కొనసాగుతోంది. ఇప్పటికే అనేక మంది భారతీయులు గోల్డెన్ వీసాను ఉపయోగించుకుని దుబాయ్ లేదా అబుదాబిలో స్థిరపడ్డారు, రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు పెట్టారు, సరిహద్దుల వ్యాపారాలను వృద్ధి చేసుకుంటున్నారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఈజిప్ట్, ఫిలిప్పీన్స్ వంటి దేశాల నుంచి వచ్చిన ప్రవాసులకు కూడా ఈ వీసా ఒక ఆకర్షణీయమైన ఎంపికగా మారింది. స్వల్పకాలిక వర్క్ పర్మిట్లు, డిపెండెంట్ వీసాలకు బదులుగా ఇది సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రత్యామ్నాయాన్ని అందిస్తోంది.




# రాజకీయ పార్టీల గెలుపు మంత్రం ఇదే!

**మనకు తెలిసిన రాజకీయ పార్టీలన్నీ ఎన్నికల పార్టీలే. కొందరు వాటిని గొప్పగా పార్లమెంటరీ ప్రజాస్వామిక పంథా పార్టీలు అనుకోవచ్చు. అప్పట్లో పీపుల్స్ వార్, ఇప్పట్లో సీపీఐ-మావోయిస్టు పార్టీ ఒక్కటే దీనికి భిన్నంగా ఉంటూ వచ్చింది. అది తన పరిధి పరిమితుల్లో సాయుధపోరాట పంథాను కొనసాగిస్తూ ఉండేది. ప్రస్తుతం దాని భవిష్యత్తు పెద్ద ప్రశ్నార్థకంగా మారింది. మావోయిస్టు పార్టీ కూడా ఎన్నికల పంథాను స్వీకరించవచ్చు అనే ఊహాగానాలు అప్పుడే వినిపిస్తున్నాయి.**



స్వాతంత్ర్యానంతర కాలపు తొలి దశ రాజకీయాలు వేరు. అవి ఎంతో కొంత సిద్ధాంతపరంగా ఉండేవి. వాటి ఆర్థిక విధానాలు ఆదర్శవంతంగా ఉండేవి. ఇటు వ్యవసాయ రంగంలోనూ, అటు పారిశ్రామిక రంగంలోనూ ఉత్పత్తిని పెంచడానికి భారీ ప్రాజెక్టుల్ని నిర్మించడం మీద కాంగ్రెస్ దృష్టి పెట్టేది. ఇటు రైతు కూలీలు, అటు శ్రామికుల శ్రేయస్సు దిశగా కమ్యూనిస్టు పార్టీల కృషి సాగుతుండేది.

రాజకీయాల్లో కులమతాలకు ఒక పాత్ర, పెట్టుబడికి ఇంకో పాత్ర ఉంటుంది. మన ఆలోచనాపరులది ఒంటికన్ను వ్యవహారం. కులమతాల్ని చూసేవాళ్లు పెట్టుబడిని చూడలేరుబీ పెట్టుబడిని చూసేవాళ్లు కులమతాల్ని చూడలేరు. నిజానికి ఎన్నికల్లో కులమతాల కన్నా పెట్టుబడి ప్రభావమే ఎక్కువగా ఉంటుంది. ఎప్పుడయినా సరే పెద్ద పెట్టుబడి చిన్న పెట్టు బడుల్ని తనవైపు లాక్కుంటుంది. రాజకీయ కూటములు అలాగే ఏర్పడుతుంటాయి. దేశ తొలి ఎన్నికల్లో ప్రధాని నుండి రాష్ట్రాల ముఖ్యమంత్రుల వరకు దాదాపు అందరూ బ్రాహ్మణ సామాజిక వర్గం నుండే ఎన్నికయ్యారు. ఆ తరువాత వ్యావసాయిక కులాల్లో పెట్టుబడి పెరిగింది. సహజంగానే రాజ్యాధికారం వాళ్ళ చేతుల్లోనికి మారింది. ఆ తరువాత వెనుకబడిన తరగతుల్లోనూ పెట్టుబడి పోగవడం మొదలయింది. వాళ్ళూ కొన్ని రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులయ్యారు.

ఇక్కడ గమనించాల్సిన అంశం ఒకటుంది. ఎస్సీ, బీసీలకు అధికారం వచ్చిందనడం అర్ధసత్యం మాత్రమే! ఎస్సీ, బీసీ కులాల్లో పెట్టుబడి ఎక్కువగా పోగయిన కులాలకు, కుటుంబాలకు మాత్రమే అధికారం దక్కుతుంది. కులమతాలకూ, పెట్టుబడికీ ఉన్న సంబంధాన్ని అర్థం చేసుకోకపోతే వర్తమాన రాజకీయాలు అర్థం కావు.

1991లో సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ, ఆర్థిక విధానాలు వచ్చాక రాజకీయాలు ఫక్తు వాణిజ్య వ్యవహారంగా మారిపోయాయి. కొంతకాలం ఆశావహులుగా కొనసాగిన ఎస్సీ, బీసీ రాజకీయ పార్టీల్ని వాణిజ్య రాజకీయాలు గట్టిగా దెబ్బతీశాయి. స్వాతంత్ర్యానంతర రాజకీయాల్లో సైడ్ క్యారెక్టర్స్ వేసుకుని బతికిన ముస్లిం సమూహానికి ఆర్థిక పునాది బీటలు వారడంతో ప్రేక్షక పాత్రకు పరిమితం కావలసి వచ్చింది. పైకి ఎంత వైవిధ్యపూరితంగా కనిపించినా సమస్త రాజకీయ పార్టీల గెలుపు మంత్రం ఒక్కటేబీ 20: 80! శత్రు వర్గం 20బీ సొంత వర్గం 80. 20 వాళ్ళుబీ 80 మనం!

ఓటర్లలో 20 శాతంగా ఉండే రాజవంశీకులు, బడా భూస్వాములకు తాను వ్యతిరేకం అని కాంగ్రెస్ చెప్పుకొనేది. మిగిలిన 80 శాతం ఓటర్లను ఎన్నికల్లో ఆకర్షించడానికి ఆ పార్టీ ప్రయత్నించేది. అది క్యాచ్‌మెంట్ ఏరియాబీ ఆరగాణి ప్రాంతం. అందులో సగం ఓట్లు పడినా విజయం తథ్యం. మరోవైపు కమ్యూనిస్టు పార్టీలు కూడా ఓటర్లల్లో 20 శాతంగా ఉండే పెట్టుబడిదారులు, భూస్వాములకు తాము వ్యతిరేకులమనీ, 80 శాతంగా ఉండే కార్మికులు, వ్యవసాయకూలీలకు తాము రక్షకులమనీ చెప్పుకొనేవి. 1990వ దశకంలో బహుజన రాజకీయాల్ని ముందుకు తెచ్చిన కాన్షీరామ్ కూడా దేశంలో పెత్తందారీ కులాలు 20 శాతం మాత్రమేననీ, 80 శాతం మంది బహుజనులనీ లెక్కలు కట్టి మరీ చెప్పేవారు.

భారతీయ జనతా పార్టీది కూడా సరిగ్గా అదే వ్యూహం. దేశంలో 20 శాతం మాత్రమే హిందూయేతరులుబీ 80 శాతం హిందువులు అనేది దాని విభజన. మనుషులకుండే సమస్త భావోద్వేగాల్లో మతం చాలా శక్తిమంతమైనది. ఈ 80 శాతం హిందువుల్లో 36 శాతం ఓట్లు పడినా అధికారం ఖాయం అని గత మూడు ఎన్నికల్లో బీజేపీ నిరూపించింది. మతభావోద్వేగాలనీ, కార్పొరేట్ శక్తుల్నీ, రాజకీయ అధికారాన్నీ మిళితం చేయడంలో బీజేపీ గొప్ప నైపుణ్యాన్ని సాధించింది. ఇప్పుడు బీజేపీని ఎదుర్కోవడానికి కొత్త వ్యూహాల్ని రచించడానికి దాదాపు అన్ని పార్టీలూ తలలు పగలగొట్టుకుంటున్నాయి. కార్పొరేట్ మతతత్త్వ నియంతృత్వాన్ని ఎదుర్కోవడానికి ఓటర్లలో 80 శాతాన్ని ఏకం చేసే బైండింగ్ వైర్‌ను కనిపెట్టడం అంత సులువు కాదు. కమ్యూనిస్టులు, అంబేద్కరైట్లు ఏకం అయితే (లాల్-నీల్ మైత్రి) బీజేపీని నిలవరించవచ్చు అనేది ఒక ఆలోచన. 2019 ఎన్నికల్లో దీన్ని ప్రయోగాత్మకంగా తెలంగాణలో అమలు చేశారు. మొత్తం రాష్ట్రంలో ఒక్క అసెంబ్లీ స్థానం కూడా దక్క లేదు. ఓటర్లు తిరస్కరించారు.

మరోవైపు, ఒక వ్యూహం ప్రకారం అంబేద్కర్‌ను బీజేపీ క్రమంగా హైజాక్ చేసింది. నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన బీఎస్పీ అధినేత్రి మాయావతి ఉత్తరప్రదేశ్‌లోనే ఉనికిని కోల్పోయింది. 403 స్థానాలున్న యూపీ అసెంబ్లీలో ఆ పార్టీకి ఒక్క స్థానం మాత్రమే దక్కింది. దాదాపు మూడున్నర దశాబ్దాలు నిరాఘాటంగా పశ్చిమ బెంగాల్‌ను ఏలిన సీపీఎం 2021 ఎన్నికల్లో తనకున్న 26 సీట్లనూ కోల్పోగా బీజేపీ అదనంగా 74 సీట్లు గెలుచుకుంది. కమ్యూనిస్టుల స్పేస్‌ను కూడా బీజేపీ ఆక్రమించుకుంటున్నది అనడానికి ఇదొక ఉదాహరణ.

అంబేద్కరైట్లు, కమ్యూనిస్టులు కొత్తగా ఆదివాసులు, మైనారిటీలతో కలిసి నడిస్తే ఏమైనా మెరుగైన ఫలితాలు వస్తాయా? అనేది ఒక కొత్త ఆలోచన. ముందు అలాంటి కూటమి ఏర్పడాలి. అంత పెట్టుబడి సమకూరాలి. ఆ తరువాత అది ఎన్నికల్లో పనిచేయాలి. వచ్చే ఎన్నికల వరకు ఇంకే మార్పులు వస్తాయో చూడాలి.

# ఆర్బీఐ వద్దకు చేరని

# రూ. 2000 నోట్లు

**ఇంకా ఆర్థిక వ్యవస్థలో రూ.6,181 కోట్ల విలువైన రూ.2000 నోట్లు**

**2025 మే 31 నాటికి 98.26% నోట్లు మాత్రమే వెనక్కి**

**ఆర్‌బీఐ ఇష్యూ ఆఫీసుల్లో మార్చుకునేందుకు అవకాశం**

**పోస్టాఫీసుల ద్వారా కూడా ఖాతాల్లో జమ చేసుకునే సౌకర్యం**

**2023 మే 19న రూ.2000 నోట్ల ఉపసంహరణ ప్రకటన**




న్యూఢిల్లీ జూన్ 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)


ఆర్బీఐ రూ.2000 కరెన్సీ నోట్లను మార్కెట్ నుంచి ఉపసంహరించుకున్నప్పటికీ, అవి ఇంకా పూర్తి స్థాయిలో వెనక్కి రాలేదు. ఆర్థిక వ్యవస్థలో ఇప్పటికీ వేల కోట్ల రూపాయల విలువైన రెండువేల నోట్లు ఉన్నాయని ఆర్బీఐ తాజాగా వెల్లడించింది. రిజర్వ్ బ్యాంక్ తాజాగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం, 2025 మే 31 నాటికి ఇంకా రూ.6,181 కోట్ల విలువైన రూ.2000 నోట్లు ప్రజల వద్దే ఉన్నాయని తేలింది. 2023 మే 19న రూ.2000 నోట్లను చలామణి నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు ఆర్బీఐ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆనాటికి చలామణిలో ఉన్న రూ.2000 నోట్లలో ఇప్పటికే 98.26 శాతం తమ వద్దకు తిరిగి వచ్చాయని ఆర్‌బీఐ తెలిపింది. వాస్తవానికి, ఈ నోట్లను బ్యాంకుల్లో మార్చుకోవడానికి లేదా డిపాజిట్ చేయడానికి ప్రభుత్వం 2023 అక్టోబర్ 7వ తేదీ వరకు గడువు ఇచ్చింది. ఆ గడువు ముగిసిన తర్వాత, అంటే 2023 అక్టోబర్ 9వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా ఉన్న 19 ఆర్బీఐ ఇషఢ్య కార్యాలయాల్లో మాత్రమే ఈ నోట్లను మార్చుకోవడానికి లేదా తమ ఖాతాల్లో జమ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. వ్యక్తులు లేదా సంస్థలు నేరుగా తమ బ్యాంకు ఖాతాల్లో ఈ మొత్తాన్ని జమ చేసుకునే వెసులుబాటు కల్పించింది.

# భారత్, అమెరికాల మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి

## పీయూష్ గోయల్

న్యూఢిల్లీ జూన్ 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**ఉక్కు, అల్యూమినియంపై 50 శాతం సుంకాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రకటనపై అగ్రరాజ్యానికి, భారత్‌కు మధ్య వాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతున్నాయని కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. ఈ ఒప్పందం విషయమై ఈ ఏడాది ఫిబ్రవరిలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీ చర్చల్లో పాల్గొన్న సమయంలోనూ మాట్లాడుకున్నారన్నారు. వాణిజ్యం విషయంలో రెండు దేశాలు కలిసి పనిచేయాలనే భావనతో ఉన్నాయన్నారు. ఈ సమస్యను ఇరుదేశాలు ద్వైపాక్షికంగా పరిష్కరించుకుంటాయని వెల్లడించారు.**



ఇరుదేశాల మధ్య ప్రతిపాదిత మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరిపేందుకు అమెరికా అధికారుల బృందం ఈ వారం భారత్‌ను సందర్శించనుందని గోయల్ తెలిపారు. జూన్ చివరికి ఇరుదేశాల మధ్య తాత్కాలిక వాణిజ్య ఒప్పందంపై అంగీకారం కుదిరే అవకాశం ఉందన్నారు. ఈవిషయంపై భారత వాణిజ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్ గత నెలలో వాషింగ్టన్‌లో అధికారులతో ప్రతిపాదిత ఒప్పందంపై చర్చలు జరిపారని గోయల్ తెలిపారు. ప్రస్తుతం ఫ్రాన్స్‌లో అధికారిక పర్యటనలో ఉన్న గోయల్ ఆ దేశంతో వాణిజ్య, పెట్టుబడి సంబంధాలను పెంచుకోవడానికి అక్కడి నాయకులు, వ్యాపార ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నారు.

ప్రస్తుతం భారత్ నుంచి దిగుమతి అవుతున్న ఉక్కు, అల్యూమినియంపై ఉన్న 25 శాతం సుంకాలను జూన్ 4 నుంచి రెట్టింపు చేస్తామని ఇటీవల ట్రంప్ ప్రకటించారు. అయితే దీనివల్ల భారతీయ ఆటో మొబైల్-భాగాల ఉత్పత్తుల ఎగుమతిదారులు, ఉక్కు పరిశ్రమల రంగంపై తీవ్ర ప్రభావం పడుతుందని నిపుణులు హెచ్చరించారు. దీంతో అగ్రరాజ్యానికి చెందిన కొన్నిరకాల వస్తువులపై ప్రతీకార సుంకాలు విధించనున్నామన్న విషయాన్ని భారత్ ప్రపంచ వ్యాణిజ్యసంస్థ దృష్టికి తీసుకువెళ్లింది. భారత స్టీల్, అల్యూమినియంపై విధించిన సుంకాలకు ప్రతిస్పందనగా.. అమెరికా వస్తువులకు ఇస్తున్న రాయితీలను నిలిపివేసి, దిగుమతి సుంకాలను పెంచనున్నట్లు దీనిలో వెల్లడించింది. ఈమేరకు ప్రపంచ వ్యాణిజ్యసంస్థ యూఎస్‌కు నోటీసులు పంపగా.. వాటిని అగ్రరాజ్యం తిరస్కరించింది.

# 4




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

మంగళవారం 03 జూన్ 2025


## పాడి రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

**- కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు**





**కొత్తపేట, జూన్ 2, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

పాడి రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ప్రభుత్వం పాడి రైతులకు రాయితీపై అందించే పశువుల దాణా పంపిణీ కార్యక్రమాన్ని కొత్తపేట మండలం పలివెల గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూడా పాడి పరిశ్రమపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు.రైతులకు తోడుగా ఉండేందుకు గోకులాలు నిర్మాణం చేపట్టి రైతులకు మేలు చేసామన్నారు. పాడి రైతులకు లాభిసాటి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్ని విధాలా సహకారం అందించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే సత్యానందరావు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## ఇంటింటికి బియ్యం పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసారు

**- టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి**



**కొత్తపేట, జూన్ 2, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

గత వైసీపీ పాలనలో ఇంటింటికి నిత్యవసర వస్తువులంటూ రేషన్ బళ్లను పెట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసారని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి ధ్వజమెత్తారు. రేషన్ కోసం గంటల తరబడి రేషనుదారులను వీధుల్లో క్యూల్లో నిలబెట్టారని, బియ్యం కోసం ఉపాధి పనులు మానుకొని సామాన్యులు వేచి చూసే పరిస్థితి తీసుకు వచ్చారన్నారు. రేషన్ దుకాణాలు అందుబాటులో ఉన్నా వాటిని డమ్మీ చేసి రేషన్ బండ్లు పేరిట ప్రజాదనాన్ని దుర్వినియోగం చేసారన్నారు. కొందరు అయితే ఆ బియ్యాన్ని అక్రమంగా తరలించి సొమ్ము చేసుకున్నారన్నారు. ఈ విధంగా గత వైసీపీ పాలనలో దాదాపు రూ.1200 కోట్ల మేర ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసారని దీన్ని గ్రహించిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఈ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడానికే రేషన్ వాహనాలను తీసివేసి నేరుగా డీలర్లు బియ్యం తదితర వస్తువులు ప్రజలకు అందించే ఏర్పాటు చేసారన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత మెరుగుపరిచి ఇంకా నాణ్యమైన బియ్యాన్ని అందించి రేషన్ లబ్ధిదారుల అవసరాలను ఈ ప్రభుత్వం త్వరలో తీర్చనుందని చెప్పారు.

## అరుణాచల గిరి ప్రదక్షిణకు ప్రత్యేక బస్సు



**రావులపాలెం, జూన్ 2, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

జ్యేష్ఠ పౌర్ణమి సందర్భంగా ఈనెల 9వ తేదీన ఏపీఎస్ ఆర్టీసీ రావులపాలెం డిపో నుంచి అరుణాచలం గిరి ప్రదక్షిణకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ జి.జి.వి.రమణ సోమవారం తెలిపారు. ఈనెల 9వ తేదీన బస్సు బయలుదేరి అరుణాచల గిరి ప్రదక్షిణ అనంతరం 13వ తేదీన రావులపాలెం చేరుతుందని, టికెట్ ధర రూ. 3,500 గా నిర్ణయించామని తెలిపారు. ఈ యాత్రలో భాగంగా తిరుపతి, కాంచీపురం, శ్రీపురం, కాణిపాకం, శ్రీకాళహస్తి, విజయవాడ క్షేత్రాలను కూడా దర్శించుకునే విధంగా ఏర్పాట్లు చేసామన్నారు. టిక్కెట్ల రిజర్వేషన్, మరిన్ని వివరాలకు డిపో మేనేజర్ (9959225537), అసిస్టెంట్ మేనేజర్ (7382911871) నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## అర్జదారుల సమస్యలపై సత్వరం స్పందించాలి

**- జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ - జిల్లా స్థాయి పి.జి.ఆర్.ఎస్ కు 212 అర్జీలు**



**అమలాపురం, జూన్ 2, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అర్జీదారుల సమస్యలపై సత్వరమే స్పందించి నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తూ తద్వారా పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంచాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులకు సూచించారు. సోమవారం అమలాపురం కలెక్టరేట్ లో జిల్లా స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, డిఆర్ఓ రాజకుమారి, డ్వామా పిడి మధుసూదన్, డిఆర్డీఏ పిడి సాయినాథ్ జయచంద్ర గాంధీ, సర్వ శిక్ష అసిస్టెంట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ జి.మమ్మీ తదితర అధికారులు అర్జీదారుల నుంచి వివిధ సమస్యలకు సంబంధించి 212 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరిస్తూ పిజిఆర్ఎస్ వ్యవస్థ పట్ల అర్జీదారులలో విశ్వసనీయతను పెంపొందించాలన్నారు. గడువు దాటిన అర్జీలు లేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఫిర్యాదుదారుడు తన అర్జీ స్థితిని ఆన్లైన్ పోర్టల్ ద్వారా గానీ,1100 కాల్ చేసి గాని తెలుసుకోవచ్చున్నారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ నిషాంతి మాట్లాడుతూ అంతర్వేది బీచ్ లో ఈనెల 3వ తేదీ యోగ అభ్యసన గ్రాండ్ ఈవెంట్ నిర్వహించడానికి వివిధ శాఖలకు చెందిన సిబ్బందిని తరలించాలని ఆదేశించారు. తప్పనిసరిగా సిబ్బంది అంతా యోగ అభ్యసన కార్యక్రమానికి హాజరుకావాలని ఆమె స్పష్టం చేశారు. శాఖల వారిగా సిబ్బంది తరలింపుకు లక్ష్యాలను నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్.డి.సి.పి కృష్ణమూర్తి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పి.కె.పి.ప్రసాద్, డీఈవో షేక్ సలీం భాషా, డి.ఎస్.డి.ఓ ముఖ్య శిక్షకులు పి.ఎస్.సురేష్ కుమార్, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ విజయ్ కుమారి, డి.ఎల్.డి.ఓ రాజేశ్వరరావు, జిల్లా పశు సంవర్ధక అధికారి వెంకట్రావు, జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు, డిఐపి ఆర్.ఓ. కె.లక్ష్మీనారాయణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతులు త్వరితగతిన వరి నాట్లు పూర్తి చేయాలి

**- గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్- ధవళేశ్వరం బ్యారేజి నుంచి సెంట్రల్ డెల్టా కాలువకు నీరు విడుదల**





**ఆత్రేయపురం, జూన్ 2, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ధవళేశ్వరం బ్యారేజి నుంచి గోదావరి డెల్టా పరిధిలోని సెంట్రల్ డెల్టా కాలువకు ఆదివారం నీరు విడుదల చేసారు. గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, వైస్ చైర్మన్ కరుటూరి నరసింహరావు, ఇన్చార్జి ఇరిగేషన్ సూపరింటెండెంట్ ఇంజినీర్ వెంకటస్వామి తదితరులు బ్యారేజి వద్ద గోదావరి మాతకు పూజలు చేసి సాగునీరు విడుదల చేసారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతుల అవసరాలు, పశువులకు నీటి ఇబ్బందుల నేపథ్యంలో సెంట్రల్ డెల్టాకు 100 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేసామని చెప్పారు. కాలువ నీరు వచ్చిన వెంటనే రైతులు ఖరీఫ్ సాగుకు త్వరితగతిన ఆకుమడులు వేసుకుని వరి నాట్లు పూర్తి చేసుకోవాలన్నారు. తద్వారా అక్టోబర్, నవంబర్ నెలల్లో వచ్చే తుఫాన్ల ముప్పు నుంచి విముక్తి పొందవచ్చున్నారు. రబీ నాట్లు డిసెంబర్ నాటికి పూర్తి చేసుకున్నట్లయితే మార్చి 31 నాటికి పంట కోసుకుని మూడో పంటగా అపరాల సాగు వేసుకుని రైతులు లబ్ధి పొందవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఈఈ నాగేంద్ర కుమార్, ఆత్రేయపురం ఏఈఈ మాధవ్, అమలాపురం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ రాజులపూడి వెంకటేశ్వరరావు, అయినవిల్లి డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కాకర శ్రీనివాస్, అయినవిల్లి డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ చైర్మన్ సరిపల్లి శ్రీనివాసరాజు, వద్దిపర్రు నీటి సంఘ అధ్యక్షుడు జుజ్జవరపు శ్రీహరి, అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు



**జంగారెడ్డిగూడెం, జూన్ 2( తెలుగు రాష్ట్రం విలేకరి) :**

ఏలూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సమ్మర్ ఓరియంటేషన్ కార్యక్రమాలు వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు 30వ రోజు ఎంతో వినోదాత్మకంగా కొనసాగుతున్నాయి. ఉదయం ముందుగా గ్రంథాలయ సిబ్బంది విద్యార్థుల చేత వజ్రాల నిధి- నలుగురు మిత్రులు " మరియు తెలివైన కుందేలు... నీతి కథలను బోధిస్తూ కథల్లో నీతిని చిన్నారులు చేత వివరించారు. తదుపరి రిసోర్స్ పర్సన్ ఐ శ్రీనివాసరావ్ విద్యార్థులకు మీరేమనుకున్న స్ఫూర్తి ప్రదాతలు నిక్ ఉస్సిక్ మీరు గొప్ప ప్రేరణాత్మక కర్త చేతులు లేకుండా పుట్టారు తన పాదానికి ఉన్న రెండు వేళ్ళ సాయంతో ఆయన మిగిలిన వారిలాగా ప్రతి వర్క్ అద్భుతమైన ప్రేరణ కలిగించే వక్త మరొక్క గొప్ప వ్యక్తి జోనీ ఎరిక్సన్ కొట్టేటప్పుడు జరిగిన ప్రమాదం లో ఆవిడ మెడ భాగం నుంచి కింద వరకు సర్వమును కోల్పోయారు. ఆయనను పట్టు వదలని కృషితో పెయింటింగ్ నేర్చుకుని దాని మీద వచ్చిన ఆదాయంతో కొన్ని వేల మందికి వీల్ చైర్లు కొనిచ్చారు. కాబట్టి ఆత్మవిశ్వాసంతో అన్ని సాధ్యపడతాయని చిన్నారులకు గొప్ప సందేశాన్ని అందించారు. అనంతరం విద్యార్థులకు స్వర్ణాంధ్ర 2047 అనే అంశంపై వ్యాసరచన పోటీలను రిసోర్స్ పర్సన్ జివి ఆనందరావు నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ తరగతులలో డిప్యూటీ లైబ్రేరియన్ ఎం నారాయణ రావు అసిస్టెంట్ లైబ్రరీ సందీప్ కుమార్ ఎండి అస్లాం పాషా కనకదుర్గ విద్యార్థులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**టి. నర్సాపురం, జూన్ 2 (తెలుగురాష్ట్రం విలేకరి):**

టి. నర్సాపురం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 1997 - 2002 సంవత్సరాలకు సంబంధించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఎంతో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఒకప్పటి స్కూల్ విద్యార్థులు ఇప్పటి విద్యార్థుల తల్లిదండ్రులుగా కాకుండా ఒకప్పుడు స్కూల్ విద్యార్థులుగా అందరూ కలిసి పూర్వ అనుభవాలనే మధుర జ్ఞాపకాలను ప్రస్తుత పరిస్థితులను ప్రతి ఒక్కరు పంచుకోవడం ఎంతో కోలాహారంగా అందరూ కలిసి ఈ యొక్క పూర్వ విద్యార్థుల సమ్మేళన సభను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వారన్నారు తదుపరి గురువులకు సాలువల తో సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగడం ఆ ఎదుగుదల కోసం జ్ఞానం అనే మహోన్నతమైన అక్షర ఆయుధం తోనే సాధ్యం మని ప్రతి ఒక్కరు చదువుకోవాలని సాధ్యమయ్యే జీవనశైలి తమ తమ కుటుంబాలను పిల్లలను సక్రమార్గంలో నడిపిస్తూ ఉన్నత విద్యలు వారికి అభ్యసించేలా చేసి ప్రయోజకులు చేసే విధంగా ప్రతి ఒక్క వ్యక్తి పాటుపడాలని అలాగే నీటి తరం విద్యార్థులకు ఉన్న పోటీ మునుపన్నడు లేని విధంగా ఉందని అలాగే ప్రతి ఒక్క తల్లిదండ్రు తమ కొడుకులను ఎంతో శ్రద్ధగా విద్య విద్యలు అభ్యసించిన వారి యొక్క మానసిక శైలిని మార్చాలని వారన్నారు.

## భూములిచ్చిన రైతులకు 7.4 కోట్ల నష్ట పరిహారం

**- పశ్చిమ జిల్లాల్లో త్వరలో 40 ఫ్లైఓవర్స్ నిర్మాణం ..కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ**




**భీమవరం జూన్ 2, (తెలుగురాష్ట్రం విలేకరి):**

ఆకివీడు- దిగమర్రు మధ్యలో నిర్మిస్తున్న జాతీయ రహదారి 165 కు సంబంధించి భూములిచ్చిన ఆకివీడు దుంపగడప, అజ్జమూరు తదితర గ్రామాల రైతులకు 7.4 కోట్లు నష్ట పరిహారాన్ని చెల్లించినట్లు కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ తెలిపారు. సోమవారం భీమవరంలో జిల్లా కలెక్టర్ నాగరాణి, ఆర్డీవో ప్రవీణ్ కుమార్ రెడ్డి, నేషనల్ హైవేస్ ఈఈ జె సంజీవ్ రాయుడు లతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 6 ఏళ్లుగా ఆకివీడు ఉండి జాతీయ రహదారి కోసం భూములిచ్చిన రైతులకు చెల్లించాల్సిన నిధులు పెండింగ్ లో ఉన్నాయని, రైతులకు ఇవ్వాల్సిన సొమ్ములు ఇతర సమస్యలపై దృష్టి సారించి జిల్లా కలెక్టర్ నాగరాణి, ఆర్డీవోలతో చర్చించి రైతులకు నష్ట పరిహారాన్ని ఇవ్వడానికి ప్రత్యేకంగా కృషి చేశామన్నారు. రైతులకు చెల్లించాల్సిన నష్ట పరిహారం తోపాటు 6, 7 ఏళ్ల కాలానికి కూడా వడ్డీ కూడా చెల్లించామన్నారు. జాతీయ రహదారి నిర్మాణం రైల్వే స్టేషన్ ల అభివృద్ధి కొత్త రైల్వే సర్వీసులను అందుబాటులోకి తేవడానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. 216 జాతీయ రహదారికి సంబంధించి లక్ష్మణేశ్వరం, సీతారామ్ పురం, మొగల్తూరు రైతులకు సుమారు రూ 6 కోట్లను చెల్లించనున్నామని, ఒక వారంరోజులు కాలంలోనే ఆ సొమ్ములు రైతులకు అందుతాయని అన్నారు. జిల్లా కేంద్రమైన భీమవరంతోపాటు ఇతర నియోజకవర్గాల్లో మొత్తం 40 ఫ్లైవర్లు నిర్మాణానికి కృషి చేస్తున్నామని, ఆకివీడు నుంచి దిగమర్రు జాతీయ రహదారినీ నాలుగు లైన్లో నిర్మాణం చేయనున్నామని, వందే భారత్ రైలు ను చెన్నై నుంచి నరసాపురం వరకు సర్వీసును త్వరలో పొడిగిస్తున్నామని, ప్రస్తుతం వందే భారత్ చెన్నై నుంచి విజయవాడ వరకు మాత్రమే నడుస్తుందని, అలాగే అత్తిలి, వీరవాసరం లాంటి రైల్వే స్టేషన్ లో విశాఖ, నాగర్ సోల్, సర్కార్ ఎక్స్ ప్రెస్ లకు ఆల్ట్ లు ఇవ్వడానికి కృషి చేస్తామని అన్నారు.

## రాజమండ్రికి బాగా పనిచేసే హెల్త్ ఆఫీసరును నియమించాలి

**-అధ్వాన్న పారిశుధ్యపై మాస్కుతో నిరసన తెలిపిన బర్రే కొండబాబు**



**రాజమహేంద్రవరం, జూన్ 2 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**

రాజమండ్రి క్వారీ ప్రాంతంలోని సమస్యలపై తాము నిరంతరం పోరాటం చేస్తున్నామని, కమిషనర్ కేతన్ గార్గే వచ్చాక వాటి పరిష్కారంలో కదలిక వచ్చిందని రాజమండ్రి నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రే కొండబాబు అన్నారు.క్వారీ ప్రాంతంలో 5 వార్డుల పరిధిలోని 20 పేటల ప్రజలు అధ్వాన్న పారిశుద్ధ్యతో ఇబ్బందులు పడుతున్నారని, దోమలు, ఈగలు, పాములు బెడదతో భయభ్రాంతులకు గురవుతున్నారని,వాటి నివారణకు చర్యలు చేపట్టాలని కోరుతూ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కమిషనర్ కేతన్ గార్గే కు ఒక వినతిపత్రాన్ని బర్రే కొండబాబు అందచేశారు. క్వారీ ప్రాంతంలో అధ్వాన్న పారిశుద్ధ్యానికి నిరసనగా మాస్కులు ధరించి నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట అనంతరం బర్రే కొండబాబు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కమిషనర్ కేతన్ గార్గే వచ్చాక కలెక్టర్ ద్వారా క్వారీ ప్రాంతంలోని సుబ్బారావునగర్, సింహాచల నగర్, సున్నంబట్టి లే అవుట్ ప్రాంతంలో కొన్ని రక్షణ చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తున్నారని కృతజ్ఞతలు తెలిపారు. అయితే ప్రస్తుత హెల్త్ ఆఫీసర్ ఏనాడూ నగరంలోని వార్డుల్లోకాని,వీధుల్లో కాని పర్యటించిన దాఖలాలు లేవని విచారం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే, కలెక్టర్, కమిషనర్ వంటివారి కూడా వస్తారు తప్ప హెల్త్ ఆఫీసర్ ఏనాడు ఒంటరిగా ఫీల్డు విజిట్ చేయడం లేదని అన్నారు.గతంలో ఓ ముస్లిం అధికారి హెల్త్ ఆఫీసర్ గా పని చేసిన సమయంలో నగరంలోని హోటళ్ళు, మాంసం, చేపలు దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి తేడా ఉందని గమనిస్తే కఠిన చర్యలు తీసుకునే వారని బర్రే కొండబాబు గుర్తు చేశారు.ఆ అధికారికి విధి నిర్వహణ ముఖ్యంగా ఉండేదని జాంపేట నగరంలోని ముస్లింలు నిర్వహించే హోటళ్ళు కూడా ఎలాంటి పక్షపాతం లేకుండా స్పెషల్ డ్రైవ్ ల ద్వారా తనిఖీ చేసి చర్యలు తీసుకునేవారని ఆయన చెప్పారు.ఇప్పుడు నగరంలో పారిశుద్ధ్యం మెరుగుపడి ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే సరైన హెల్త్ ఆఫీసర్ ను నియమించాలని బర్రే కొండబాబు కోరారు.రాజమండ్రికి పనిచేసే హెల్త్ ఆఫీసర్ కావాలని ఆయన ఆకాంక్షించారు.ఈ దిశగా యువ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, కమిషనర్ కేతన్ గార్గే యోచించి తగు నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.క్వారీ ప్రాంతంలో అధ్వాన్న పారిశుద్ధ్య పరిస్థితులవల్ల 5 వార్డులకు చెందిన 20 పేటల ప్రజలు వ్యాధులబారిన పడుతున్నారని కొండబాబు ఆందోళన వ్యక్తం చేశారు.క్వారీ గోతుల నీటివల్ల దోమలు, తుప్పలు పెరగడంతో పాములు సంచరిస్తూ ఇళ్ళలోకి వస్తున్నాయని ఆయన చెప్పారు. నగరపాలకసంస్థ చెత్త తరలించే వాహనాలను శుభ్రం చేయకుండా క్వారీ మార్కెట్ ప్రాంతంలోని వెహికల్ యార్డులో నిలుపు చేస్తారని వాటి నుంచి దుర్వాసన రావడంతో పాటు ఈగలు కూడా పెరిగాయని దీంతో సమీప నివాసితులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తమ ప్రాంత ప్రజల ఇబ్బందులు, బాధలు నగరపాలక సంస్థ ఆరోగ్య విభాగం అధికారులకు పట్టడం లేదని ఆయన మండిపడ్డారు. అందుకే రాజమండ్రి నగరానికి సరైన హెల్త్ ఆఫీసర్ ను నియమించాలని తాము కోరుకుంటున్నామని బర్రే కొండబాబు చెప్పారు. రాజమండ్రి నగరంలో పారిశుద్ధ్యం మెరుగుపడేవరకు తమ పోరాటం కొనసాగుతుందని కొండబాబు స్పష్టం చేశారు. నిరసన కార్యక్రమంలో వంగూరి విజయ సత్య,నాగులపల్లి సత్యవతి,బిందెల రాణి,యడ్ల ప్రసాద్, బుర్తి పెద సత్తిబాబు, దడాల శివ శంకర్, గార చిన చంటి, బర్రే శేఖర్, భీమన నాని, దొంతుమళ్ళ శ్యామ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా నిర్మూలనకు కృషి చేయాలి

**-ఈనెల 30వ తేదీ వరకు మలేరియా నివారణ మాసోత్సవాలు.**




ఏలూరు,జూన్ 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి) దోమలు వ్యాప్తిచెందకుండా తద్వారా జిల్లాను మలేరియా రహిత జిల్లాగా మార్చాలని జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి తెలిపారు. సోమవారం చింతలపూడి తహశీల్దారు కార్యాలయంలో ఈనెల 30వ తేదీ వరకు నిర్వహించే మలేరియా నివారణ మాసోత్సవాలు సందర్భంగా ముద్రించిన మలేరియా మాసోత్సవ గోడ పత్రికలను, కరపత్రాలను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటిపరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. నిల్వనీటిలో దోమలు వృద్ధిచెందకుండా లార్విసైడ్ మందులు స్ప్రే చేయాలన్నారు. డ్రై డే లను పాటిస్తూ నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో నూజివీడు సబ్ కలెక్టర్ బి. స్మరణ్ రాజ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా ఆర్.మాలిని, చింతలపూడి సబ్ యూనిట్ మలేరియా అధికారి ఎన్. ఏ. ప్రసాద్, రాఘవాపురం, ఎర్రగుంటపల్లి వైద్యధికారులు కె. నరేష్.,చైతన్య, ఎమ్. పి. హెచ్. ఇ ఓ శ్రీనివారరావు, సూపెర్వైసర్ లు రవి, ప్రమీలకుమారి, మలేరియా హెల్త్ అసిస్టెంట్ కె. శ్రీనివాసరావు ఉన్నారు.

## ప్రజలకు నచ్చిన సమయంలో రేషన్ తీసుకోవచ్చు

**-ఎండీయూ వాహనాల రేషన్ అక్రమాలకు ఇక చెక్ -వైసీపీ రైస్ మాఫియాకు అడ్డుకట్ట వేసేందుకే రేషన్ దుకాణాల్లో బియ్యం పంపిణీ -రేషన్ దుకాణాలు ప్రారంభించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



రాజమహేంద్రవరం, జూన్ 2(తెలుగురాష్ట్రం ప్రతినిధి) : ప్రజలకు అనుకూలమైన సమయంలో రేషన్ బియ్యం తీసుకునేందుకు వీలుగా కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 29,760 రేషన్ దుకాణాల ద్వారా బియ్యం పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. సోమవారం సిటీలోని రేషన్ దుకాణాల్లో బియ్యం పంపిణీ చేసే కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. తోలుత 11వ వార్డులో తోట కిరణ్ రేషన్ దుకాణంలో ప్రజలకు కూటమి నాయకులు మజ్జి రాంబాబు, కురగంటి సతీష్, జామి సత్యనారాయణ, ఆర్డీవో కృష్ణ నాయక్, అర్బన్ తహశీల్దార్లతో కలిసి బియ్యం పంపిణీ ప్రారంభించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి వృద్ధులు, వికలాంగులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు రేషన్ అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ గతంలో ఎండియూ వాసనాల ద్వారా ఇంటింటికీ రేషన్ బియ్యం పంపిణీ పేరుతో వైసీపీ నాయకులు రైస్ మాఫియాకు తెరలేపారని దానికి అడ్డుకట్ట వేసేందుకే ప్రజల కోరిక మేరకు కూటమి ప్రభుత్వం రేషన్ దుకాణాలు తిరిగి పునరుద్ధరించి ప్రతినెలా ఒకటి నుంచి 15వ తేదీ వరకు రేషన్ పంపిణీ చేయిస్తున్నట్లు చెప్పారు. ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ దుకాణాల్లో రేషన్ బియ్యం ఇస్తారని తెలిపారు. ప్రజలు తమకు అనువైన వేళల్లో వెళ్ళి తెచ్చుకోవచ్చని, గతంలో మాదిరి ఎండియూ వాహనం ఎప్పుడు వస్తుందా అని పనులు మానుకుని ఇళ్ళవద్ద వేచి ఉండనవసరం లేదన్నారు. అప్పుడు ఎండియూ వాహనం వచ్చినా సర్వర్ పని చేయడం లేదని రేషన్ ఇవ్వకుండా వెళ్ళి పోయేవారని ఆరోపించారు. ఎండీయూ వాహనాల పేరుతో వైసీపీ రైస్ మాఫియా బియ్యం పక్కదారి పట్టించి కోట్లాది రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. ఆ రైస్ మాఫియాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రజల కోరిక ప్రకారం మళ్ళీ రేషన్ దుకాణాల్లో రేషన్ పంపిణీ చేపట్టామని వివరించారు. 65 సంవత్సరాలు దాటిన వృద్ధులు, వికలాంగులకు 5వ తేదీలోగా ఇంటికి వెళ్ళి రేషన్ అందచేస్తారని అన్నారు. వైసీపీ వారిలా హామీలు ఇవ్వబోమని, గతంలో సన్నబియ్యం ఇస్తానన్న సన్నాసి ఇవ్వలేదని మండిపడ్డారు. ఇప్పుడు రేషన్ దుకాణాల్లో సర్వర్ పని చేయకపోయినా ప్రజలను ఇబ్బంది పెట్టకుండా వారి ఫోటో తీసుకుని రేషన్ ఇచ్చి పంపిస్తారని తర్వాత దానికి సంబంధించిన ప్రక్రియ పూర్తి చేస్తారని చెప్పారు. రేషన్ దుకాణాల్లో అక్రమాలు జరగకుండా ఆర్డీవో, ఎమ్మార్వో స్థాయి అధికారుల నిఘా ఉంటుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎవరి పొట్ట కొట్టదని, ఎండీయూ ఆపరేటర్ల వినతిని ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం పరిశీలించి ఏ నిర్ణయం తీసుకోవాలో ఆలోచిస్తారని అన్నారు. ప్రజలకు సౌకర్యవంతంగా మళ్ళీ రేషన్ దుకాణాలు పునరుద్ధరించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన 1వ వార్డు లాలా చెరువు రేషన్ షాపు నెం.69, 46వ వార్డు రామదాసు పేట 62 నెం.రేషన్ డిపో, 36వ వార్డు తుమ్మలావ 24వ నెం.షాపు, 13వ వార్డు అంబేద్కర్ నగర్ షాప్ నెం.90 లను ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు రేషన్ దుకాణాలను ప్రారంభించి రేషన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో 11వ డివిజన్ ఇంచార్జ్ కంటిపూడి రాజేంద్రప్రసాద్, రేషన్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ వి రామారావు, జిల్లా అధ్యక్షులు జామి కృష్ణ, గౌరవ అధ్యక్షులు బత్తిన నారాయణ రావు, రాజమహేంద్రవరం అర్బన్ అధ్యక్షులు నమ్మి వెంకటేశ్వరావు, కార్యదర్శి కె రమేష్, కోశాధికారి కె ఆదిరాజు, జాయింట్ సెక్రటరీ పుల్లూరి శ్రీను, చల్లా వెంకటేష్, రెవెన్యూ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ లో అందిన అర్జీలు సకాలంలో నాణ్యతతో పరిష్కరించాలి

**-అర్జీల పరిష్కారానికి మానవత ధృక్పదంతో వ్యవహరించాలి -పిజిఆర్ఎస్ లో 312 అర్జీలు రాక**



ఏలూరు,జూన్ 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి) ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిశీలించి సత్వరమే పరిష్కరించడానికే ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు. సోమవారం చింతలపూడి తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) నిర్వహించారు. జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి తో పాటు చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్ పాల్గొని ప్రజలు ఇచ్చిన అర్జీలను స్వీకరించారు. చింతలపూడి నియోజకవర్గంలో చింతలపూడి రూరల్, అర్బన్ తో పాటు పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు వచ్చి తమ సమస్యలను అర్జీల రూపంలో సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజా ఫిర్యా దుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో అందిన అర్జీలకు సత్వర పరిష్కారం అందించడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు అందించే అర్జీలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వాస్తవ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీదారులకు న్యాయం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యలే పరిష్కార లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. అధికారులు అర్జీల పరిష్కారానికి మానవత ధృక్పదంతో వ్యవహరించాలన్నారు. అర్జీలపై పూర్తిస్థాయిలో పరిశీలించి సత్వరమేపరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. ఈరోజు 312 అర్జీలు వచ్చాయని, అందులో రెవిన్యూ కు సంబంధించిన అంశాలపైన, పెన్షన్లు మంజూరు కోసం, రీసర్వే, అసైన్డ్ భూములు, వైద్య ఆరోగ్యం, ఇరిగేషన్, సంబందిత అంశాలపై అర్జీలు వచ్చాయన్నారు. ఈ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 11 నెలల కాలంలో చింతలపూడి నియోజకవర్గంలో సూమారు 250 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి సిఎంఆర్ఎఫ్ కింద రూ. 3.5 కోట్లు అందించామన్నారు. అదే విధంగా రూ. 25 కోట్ల తో సిసి రోడ్లు నిర్మించామన్నారు. మరో రూ. 58 కోట్ల తో ఆర్ అండ్ బి రోడ్లు అభివృద్ధి చేశామన్నారు. అదేవిధంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అందించే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అందిన అర్జీలలో కొన్ని.చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామానికి చెందిన ఎన్. చరణ్ మోహన్ రెడ్డి తనకు 60 శాతం అంగవైకల్యం ఉన్నది. తనకు పెన్షన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ అందజేశారు. లింగపాలెం మండలం దర్మాజీగూడెం కు చెందిన పి. రాజేశ్వరరావు తమ గ్రామంలో యల్లసముద్రం అనే చెరువు ఉన్నదని, ఆ చెరువు మట్టితోను, చెట్లతోను నిండిపోయి నీరు నిల్వచేయడానికి ఆటంకంగా ఉన్నది. కావున చెరువులో పూడిక తీయాలని కోరుతూ అర్జీ అందజేశారు. చింతలపూడి మండలం, చింతలపూడి గ్రామస్థుడు బి. రమణ గ్రామంలోని ఇళ్ల కాలనీలోని రోడ్ల సమస్యను పరిష్కరించాలని కోరుతూ అర్జీ అందజేశారు. లింగపాలెం మండలం ధర్మాజీగూడెం కు చెందిన కె. ఇస్సాకు తమ గ్రామ సర్వేనెం. 260.2 లో తనకు 0.35 సెంట్లు భూమి ఉన్నదని డిస్టిబ్యూట్ రిజిష్టర్ నందు నమోదుచేసి ఉన్నారని,కావున నాభూమిని డిస్టిబ్యూట్ రిజిష్టర్ నుండి తొలగించాలని కోరుతూ అర్జీ అందజేశారు. చింతలపూడి మండలం ఎడ్లపల్లి గ్రామం యం.సత్యనారాయణ తన భూమి పంటకాలువ అని నమోదు కాబడినదని, దీనిని మార్పు చేయవల్సిందిగా అర్జీ అందజేశారు. టి. నర్సాపురంనకు చెందిన పసుమర్తి రాము తన దరఖాస్తులో చింతలపూడి నుండి టి. నర్సాపురంనకు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు గోతులతో ప్రమాదకర పరిస్థితిలో ఉందని, ప్రతీరోజు ద్విచక్ర వాహన ప్రమాదాలు జరుగురుతున్నాయని, ప్రమాదాల నివారణకు రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని కోరారు. సమస్య ను పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని రహదారులు, భవనాల శాఖ ఎస్ఈ ని కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పిడి ఆర్.విజయరాజు,డి సి వో శ్రీనివాస్,జడ్పీ సీఈఓ భీమేశ్వరరావు,డి ఎస్ పి రవిచంద్ర,బీసీ కార్పొరేషన్ ఈడి ఎన్.పుష్పలత,జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఆర్వి నాగరాణి,డి సి హెచ్ ఎస్ పాల్ సతీష్ కుమార్, ఎల్ డి యం డి.నీలాద్రి,జిల్లా హౌసింగ్ అధికారి జి.సత్యనారాయణ,ఎస్ సి కార్పొరేషన్ ఈడీ యం.ముక్కంటి వివిధ శాఖల జిల్లా అధికారులు, యం పి డి వో యం.మురళీకృష్ణ, తహసీల్దార్ ప్రమద్వర,మున్సిపల్ కమిషనర్ ఏ.రాంబాబు,స్దానిక ప్రజా ప్రతినిదులు, పెద్ద సంఖ్యలో అర్జీదారులు పాల్గొన్నారు.

## ఏలూరు ఈడా చైర్మన్ గ పదవి బాధ్యతలు స్వీకరించిన పెద్దిబోయిన శివప్రసాద్



ఏలూరు,జూన్ 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి) ఏలూరు నగర అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి 'ఈడా' చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన పెద్దిబోయిన శివప్రసాద్ కు సూచించారు. స్థానిక చలసాని గార్డెన్స్ లో సోమవారం 'ఈడా' చైర్మన్ ప్రమాణస్వీకారోత్సవ సభలో మంత్రి కొలుసు పార్థసారధి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ అంకితభావంతో ప్రజలకు సేవలుచేసే వారికి పదవులు లభిస్తాయడానికి 'ఈడా' చైర్మన్ శివప్రసాద్ నిదర్శనమన్నారు. , ప్రజలకు శివప్రసాద్ చేసిన సేవలను గుర్తించి ప్రభుత్వం 'ఈడా' చైర్మన్ గా నియమించిందని, ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఏలూరు నగరాభివృద్ధికి కృషి చేయాలన్నారు. నామినేటెడ్ పదవులలో సామాజిక న్యాయం పాటిస్తున్నామని, షెడ్యూల్డ్ కులాలు, తెగలు, వెనుకబడిన తరగతులు, బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ప్రతిపక్ష నేతలపై కేసులు, హింసించడమే లక్ష్యంగా పనిచేసిందని, ఆనాటి కష్టకాలంలో ఎందరో కార్యకర్తలు, నాయకులు పార్టీకి అండగా నిలబడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు గా పాలన చేస్తున్నదన్నారు. గత ప్రభుత్వం పెన్షన్లు, అమ్మఒడి, చేయూత పథకాలతో సంవత్సరానికి ఒకొక్క కుటుంబానికి 61 వేల రూపాయలు అందిస్తే, తమ ప్రభుత్వం అంతకుమించి పెన్షన్లు, బకాయిలు, ఉచిత గ్యాస్, తల్లికి వందనం, అన్నదాతా సుఖీభవ పథకాలతో ఒకొక్క కుటుంబానికి సంవత్సరానికి లక్షా 8వేల రూపాయలు అందిస్తున్నామని అంతే కాక రానున్న 4 సంవత్సరాలలో రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా మంత్రి లోకేష్ కృషిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అభివృద్దిని పరిశీలిస్తే 7 లక్షల కోట్ల రూపాయలతో రానున్న రెండేళ్ళలో రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారని, వీటి ఏర్పాటుతో 2027 నాటికి 4. 5 లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా పనిచేస్తున్నామన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, గత ప్రభుత్వం రైతులకు బకాయిలు పడిన ధాన్యం సొమ్ము 1637 కోట్ల రూపాయలను తమ ప్రభుత్వం రైతులకు చెల్లించిందన్నారు. రబీ, ఖరీఫ్ లో ధాన్యం అందించిన రైతులకు 24 నుండి 48 గంటలలోగా సొమ్మును రైతుల ఖాతాకు జమచేసి తమ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని నిరూపించుకుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువనేత లోకేష్ లు కార్యకర్తల సంక్షేమ కోసమే ఆలోచిస్తుంటారని, దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా కార్యకర్తలకు 5 లక్షల రూపాయల భీమా సౌకర్యం కల్పించామన్నారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ పెద్దిబోయిన శివప్రసాద్ క్రమశిక్షణ కలిగిన కార్యకర్త అని అన్నారు. పదవుల కోసం కాకుండా ప్రజల సేవ కోసం పనిచేయాలన్నారు. పెద్దిబోయిన శివప్రసాద్ సమర్ధతను పరిశీలించి ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా అవకాశం కల్పించామని, ఏలూరు నగరంలో సమస్యలను పరిశీలించి వాటిని పరిష్కరించి ఏలూరు నగరాభివృద్ధికి కృషి చేయాలన్నారు. 'ఈడా' చైర్మన్ ప్రమాణస్వీకారం చేసిన పెద్దిబోయిన శివప్రసాద్ మాట్లాడుతూ తనకు ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా అవకాశం ఇచ్చిన ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఏలూరు నగరాభివృద్ధికి తాను శాయశక్తులా కృషి చేస్తానన్నారు. . కార్యక్రమంలో ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్, కో ఆప్షన్ సభ్యులు ఎస్.ఎం. ఆర్. పెదబాబు, మాజీ మంత్రి మారడాని రంగారావు, మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీరామకృష్ణ, కూటమి నాయకులూ పుప్పాల జగదీష్ బాబు, చోడే వెంకటరత్నం, దాసరి ఆంజనేయులు, మధ్యాహ్నపు బలరాం, ప్రభృతులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి కొలుసు పార్థసారధిని గజమాలతో సత్కరించారు



## నడిరోడ్డుపై పోలీసుల చిత్రవధ ఏమిటి

**-రెడ్ బుక్ రాజ్యాంగ పర్యవసానమే ఈ దుస్థితి -ఎండియు ఆపరేటర్ల తొలగింపుతో ప్రజలు ఇక్కట్లు -ఈవీఎం ఎమ్మెల్యే లేడని నగరంలో రేషన్ షాపులు తెరవలేదట -రాజమండ్రి మీ సొంత జాగీరా .. రాచరికమా?-నగరంలో మద్యం షాపుల మాటున అనిధికార పర్మిట్ రూంలు-తక్షణం మూయించకపోతే మేమే వెళ్లి బంద్ చేయిస్తాం-వెన్నుపోటు దినోత్సవం పోస్టర్ ఆవిష్కరించిన మాజీ ఎంపీ భరత్**



రాజమహేంద్రవరం, జూన్ 2(తెలుగురాష్ట్రం ప్రతినిధి): ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగానికి నిదర్శనం నడిరోడ్డుపై యువకులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడమేనని మాజీ ఎంపీ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ వ్యాఖ్యానించారు. ఇది రెడ్ బుక్కా, బ్లడ్ బుక్కా అని జాతీయ మీడియాలో ఎపి గురించి అడుగుతున్నారని అన్నారు. శిక్షించడానికి న్యాయస్థానాలు ఉండగా, పోలీసులు ఇలా వ్యవహరిస్తే ఇక ప్రజాస్వామ్యం ఉన్నట్టా లేనట్టా అని ప్రశ్నించారు. జూన్ 4వ తేదీన జరగబోయే వెన్నుపోటు దినోత్సవం పోస్టర్‌ను స్థానిక విఎల్‌పురం మార్గాని ఎస్టేట్స్‌లోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ కార్యాలయంలో సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా భరత్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెనాలిలో యువకులపై విచక్షణారహితంగా లాఠీలతో కొట్టిన ఘటన గడవకముందే అదే తెనాలిలో ఒక గోల్డ్ స్మిత్‌ని కూడా వేధించడం వలన అతడు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన చెందారు. అసలు రాష్ట్రంలో జరుగుతున్న తీరు దారుణంగా ఉందన్నారు. పోలీసులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడం ఏమిటని భరత్ నిలదీశారు. పోలీసులే శిక్షలు వేస్తే ఇక కోర్టులెందుకన్నారు. నిజంగా తప్పుచేస్తే కోర్టులో నిరూపించి అవసరమైతే ఉరి శిక్ష వేయండి, అంతేకాని ఇలా రోడ్డుమీద చిత్రవధ చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఎండియు ఆపరేటర్లతో చేసుకున్న ఒప్పందం ఇంకా రెండేళ్లు ఉన్నప్పటికీ రద్దు చేసి, సరుకులకు రేషన్ షాపుల దగ్గరకే రమ్మనడం శోచనీయమని విమర్శించారు. రేషన్ షాపుల దగ్గరకు కూడా వెళ్లకుండా ప్రజలను సోమరుపోతులను చేసేశారని కొందరు కుహనా మేథావులు చర్చలు పెట్టిమరీ చెప్పడం వింతగా ఉందన్నారు. నేరుగా ఇంటికే రేషన్ అందించే విధంగా ఎండియు ఆపరేటర్ల వ్యవస్థను జగన్ మోహన్ రెడ్డి తీసుకొచ్చారని, ఒకవేళ ఇంటింటికి కాకపోయినా వీధి చివర వాహనం ఆపి ఇస్తే తప్పేంటని ఆయన నిలదీసారు. రేషన్ షాపుల దగ్గర క్యూ కట్టాల్సిన దుస్థితి కల్పించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రేషన్ షాపుల దగ్గరకు వచ్చి ప్రజలు ఏవిధంగా ఇక్కట్లకు గురవుతున్నారో ఒకసారి గమనించాలని క్లిప్పింగ్స్‌ను భరత్ ప్రదర్శించారు. పెద్ద పెద్ద క్యూలైన్లు, గాలి ఆడక విసురుకోవడం, ఎండలో నిలబడ్డం వంటి ఘటనలు చూస్తున్నామన్నారు ముందు ముందు ఇంకా ఎలాంటి ఇబ్బందులు పడతారోనన్నారు. ఇప్పటికే కరోనా కేసులు చూస్తున్నామని, ఇంకా పెరిగితే ఎలాంటి పరిస్థితులు నెలకొంటాయో ఒకసారి గమనించాలన్నారు. ప్రజలకు సౌకర్యంగా ఉన్న ఎండియు ఆపరేటర్ల వ్యవస్థ కోసం న్యాయపరమైన పోరాటం చేస్తామన్నారు. ఇక రాష్ట్రంలోని 175నియోజక వర్గాల్లో జూన్ 1వ తేదీన రేషన్ షాపులు తెరుచుకుంటే, రాజమండ్రిలో మాత్రం తెరవలేదని భరత్ ఎద్దేవా చేసారు. కారణం ఏంటని ఆరా తీస్తే, ఎమ్మెల్యే కొడుకు పుట్టినరోజుకు వెళ్లారని వచ్చేవరకు రేషన్ షాపులు తెరుచుకోలేదని తెల్సిందన్నారు. మరీ ఇంత ఘోరమా అని ఆయన వాపోయారు. లక్షలమంది మహిళలున్న రాజమండ్రిలో ఒకటో తేదీన రేషన్ తీసుకోవాలని అనుకుంటారని ఎమ్మెల్యేకి తెలీదా, రాజమండ్రి మీ సొంత జాగీరు అనుకుంటున్నారా మీరు ఊళ్ళో లేకపోతే రేషన్ షాపులు తీయకూడదా? మరీ ఇంత అన్యాయమా, ఇదేమన్నా రాచరికమా అని భరత్ నిలదీశారు. డిప్యూటీ సీఎం ఇలాఖాలో మంత్రి ఎక్కడ నుంచో వచ్చి రేషన్ షాపులు ప్రారంభిస్తే, ఇక్కడ ఎందుకు ప్రారంభించకుండా చేసారు అని భరత్ సూటిగా ప్రశ్నించారు. మద్యం షాపుల మాటున పర్మిట్ లేని రూములు పెట్టి తాగిస్తున్నారని భరత్ విమర్శించారు. రాజమండ్రి నగరంలో తాడితోట తదితర ప్రాంతాల్లో మద్యం షాపుల పక్కన భాగోతం అంటూ ఆయన క్లిప్పింగ్స్ చూపించారు. ఇక్కడే కాకుండా రాష్ట్రంలో ఇలా 60వేల బెల్ట్ షాపులున్నాయన్నారు. రాత్రి పగలు తేడా లేకుండా యువతను మద్యం మత్తులో ఉంచుతున్నారని అన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వక ఇవ్వక ఇన్నాళ్లకు ఇచ్చారని, అయితే ఐదు లక్షల మంది ఆశావహులు పరీక్షలు రాయబోతున్నారని, కనీసం 90రోజులు సమయం ఇవ్వాలని అడిగితే, 40రోజుల్లో పరీక్ష పెట్టేస్తే ఎలాగని భరత్ ప్రశ్నించారు. సమయం ఇవ్వకుండా ఇలా చేయడం దారుణమన్నారు. సమయం ఇవ్వకపోతే మధ్య తరగతి కుటుంబాలకు చెందిన ఆశావహులు ఏదో పనిచేసుకుంటూ ఉంటారని, సమయం ఇవ్వకుండా చేస్తే, వాళ్ళు పరీక్షలు ఎలా రాస్తారని ఆయన ప్రశ్నించారు. మూడు నెలల సమయం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు.ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలు ఊదరగొట్టారని, అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా అమలు చేయకపోవడంతో ఏ వర్గం ప్రజలూ సంతోషంగా లేరని పేర్కొన్నారు. ప్రజలను నమ్మించి, వంచించి అధికారం పీఠం ఎక్కారని ఆయన పేర్కొన్నారు. అందుకే జూన్ 4న వెన్నుపోటు దినంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. పార్టీ నాయకులూ, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున ఈ కార్యక్రమానికి హాజరై విజయవతం చేయాలని కోరారు.

# తెనాలి ఘటనలో ఎస్పీని వెంటనే సస్పెండ్ చేయాలి

## -హైకోర్టు సుమోటోగా కేసు నమోదు చేయాలి- మాజీ ఎంపీ జివి హర్షకుమార్ డిమాండ్



**రాజమహేంద్రవరం సిటీ, జూన్ 2(తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడాల్సిన పోలీసులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని దారుణంగా ప్రవర్తిస్తున్నారని మాజీ ఎంపీ జివి హర్షకుమార్ మండిపడ్డారు. తెనాలిలో రెండ్రోజుల వ్యవధిలో జరిగిన రెండు సంఘటనలకు పోలీసులే బాధ్యత వహించాలని, సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునేలా మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. స్థానిక రాజీవ్ గాంధీ విద్యాసంస్థల కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెనాలిలో ఇద్దరు యువకులను దారుణంగా కొట్టి వేధించడానికి కారకులైన ఎస్పీని, ఇద్దరు సిఐలను వెంటనే విధుల నుంచి డిస్మిస్ చేయాలని, ఈ ఘటనతో పాటు ఒక పోలీసులు తీవ్రంగా వేధించిన ఘటనలో ఆత్మహత్య చేసుకున్న మహారాష్ట్రకు చెందిన బంగారం వ్యాపారి సిద్దేష్ జైన్ వ్యవహారంపై హైకోర్టు సుమోటోగా కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేసారు. దళిత, మైనార్టీలకు చెందిన వారిని ఇష్టమొచ్చినట్టుగా కొట్టే హక్కు పోలీసులకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. వారిపై ఇంతవరకు ఎటువంటి కేసులు లేకుండా రౌడీషీట్ ఉన్నట్టుగా కోర్టుకి ఇచ్చిన నివేదికలో పేర్కొనడం దారుణమని వ్యాఖ్యానించారు. రెండ్రోజుల్లో తెనాలి ఘటనపై చర్యలు తీసుకోకపోతే ఛలో తెనాలికి పిలుపునిస్తామని, అక్కడికి వెళ్లి అన్ని విషయాలను తేల్చుకుంటామని స్పష్టం చేసారు. ఆ యువకులతో పోలీసులే గంజాయి వ్యాపారం చేయిస్తున్నారని, వారిపై పెట్టే కేసులు, వేధింపులు భరించలేక వ్యాపారం చేయలేమని చెప్పడంతో దారుణంగా నడిరోడ్డుపై కొట్టుకుంటూ తీసుకుని వెళ్లారని ఆరోపించారు. పోలీసుల వద్ద చంపబడిన సిద్ధేష్ జైన్ కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ వ్యవహారంపై కూడా ఆయన ధ్వజమెత్తారు. మతతత్వ పార్టీతో పొత్తు పెట్టుకుని చంద్రబాబు లౌకిక వాదం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. వక్ఫ్ బిల్లుకు మద్దతిచ్చి మైనార్టీలను అణిచివేయడానికి సహకరించిన ఆయన ఆ పదవిలో ఉండేందుకు అర్హత లేదన్నారు. తిరుపతి లడ్డూ ఘటనపై సిట్ వేసి ఏం సాధించారని నిలదీసారు. తిరుపతిలో తొక్కిసలాట జరిగి భక్తులు చనిపోతే కనీసం కేసు కూడా నమోదు చేయలేదన్నారు. పాస్టర్ ప్రవీణ్ ప్రగడాల మృతిపై కూడా చంద్రబాబు చాలా దారుణంగా మాట్లాడుతున్నారని, సహజ మరణం పొందినట్టుగా వ్యంగంగా మాట్లాడటం సరికాదన్నారు. దీనిపై ఆయన వెంటనే క్రైస్తవ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. ఈనెల 4వ తేదీన హైకోర్టులో ఈ కేసులో వాదనలు వినిపిస్తామన్నారు. ఆయనకు దమ్ముంటే తమ బహిరంగ సభకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేసారు. పవన్ కళ్యాణ్‌కు సనాతన ధర్మం గురించి ఏం తెలుసని ప్రశ్నించారు. ఆయన ప్రాతినిథ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో దళితులను గ్రామ బహిష్కరణ చేస్తే స్పందించిన పాపాన పోలేదని విమర్శించారు.

# కృష్ణారావు దంపతులకు రోటరీ ఎక్సలెన్సీ అవార్డు




**రాజమండ్రి, జూన్ 2 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** వివిధ రంగాల్లో నిష్ణాతులైన 23 మందికి విశిష్ట వ్యక్తులను ఏకేసీ కళాశాల రోటరీ రివర్ సిటీ హాలులో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పీవీఎస్ కృష్ణారావుకి సోషల్ సర్వీస్ ఆక్టివిటీసులో యాక్టివ్ వాలంటరీగా అవార్డు ప్రదానం చేసి దుస్సాలువతో జ్ఞాపికతో సత్కరించారు. ఆయన వృత్తి రీత్యా ప్రైవేట్ అకౌంటెంట్ గా రాణిస్తూ ప్రవృత్తిగా వివిధ సంస్థలకు సేవలు అందిస్తున్న యాక్టివ్ వాలంటరీ అని ఈ అవార్డు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రోటీరియన్ ప్రముఖ ఆడిటర్, పూర్వ జిల్లా గవర్నర్, వి భాస్కరరామ్, రొటేరియన్ అధ్యక్షులు నాళం నరసింహారావు, కార్యదర్శి కనకం చంద్రశేఖర రావు, రొటేరియన్ లెఫ్టినెంట్ జాస్తి వివిఎస్ మూర్తి, బూర్లగడ్డ వెంకట సుబ్బరాయుడు, వై. రవిబాబు, ఏకేసీ కాలేజీ యువజన సమితి అధ్యక్షులు దేశినేని బలరామనాయుడు, మాదిరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన అధికారులు



**చింతూరు, జూన్ 2 (తెలుగురాష్ట్రం విలేకరి):** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు సబ్ ట్రెజరీ కార్యలయంపై ఏసీబీ అధికారులు సోమవారం దాడి చేసి ఇద్దరు అధికారులను అరెస్టు చేసినట్లు డీయస్పీ నాగేశ్వరావు తెలిపారు. ఏరీయర్స్ బిల్లులు నరసింహాపురం ఆశ్రమ పాటశాల వార్డెన్ ఫకీర్ దొర నుంచి రూ.లక్ష లంచం తీసుకుంటుండగా ట్రెజరీ అధికారి వంశీ కళ్యాణ్, సీనియర్ అసిస్టెంట్ సామ్యూల్ ను అరెస్టు చేశామన్నారు. నిందుతులను మంగళవారం రాజమండ్రి కోర్టులో హాజరు పరుస్తామన్నారు.

# కొయ్యలగూడెంలో యోగాంధ్ర




**జంగారెడ్డిగూడెం, జూన్ 2(తెలుగు రాష్ట్రం విలేకరి):** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా నాలుగు రోజులపాటు వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్లు కొయ్యలగూడెం ఎంపీడీవో కే కిరణ్ కుమార్ తెలిపారు. సోమవారం కొయ్యరగూడెం ఎంపీడీవో కార్యాలయంలో మండలస్థాయి యోగా ఆంధ్ర పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా రెండవ తేదీ నుండి ఆరో తేదీ వరకు మండల స్థాయిలో వివిధ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా సోమవారం సోలో యోగాసనాలు సూర్య నమస్కారాలు ప్రాణామయం మెడిటేషన్లో నిర్వహించామన్నారు. అదేవిధంగా మండలంలో యోగ అభ్యసన కార్యక్రమంలో 31,675 మందిని భాగస్వాములను చేయాలని లక్ష్యంగా తీసుకొని ఇంతవరకు 24,598 మందిని రిజిస్టర్ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నచ్చిన సమయంలో రేషన్ బియ్యం తీసుకోవచ్చు

## -రేషన్ దుకాణాలు ప్రారంభించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, జూన్2 (తెలుగురాష్ట్రం ప్రతినిధి) :** ప్రజలకు అనుకూలమైన సమయంలో రేషన్ బియ్యం తీసుకునేందుకు కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 29,760 రేషన్ దుకాణాల ద్వారా బియ్యం పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. సోమవారం సిటీలోని రేషన్ దుకాణాల్లో బియ్యం పంపిణీ చేసే కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. తొలుత 11వ వార్డులో తోట కిరణ్ రేషన్ దుకాణంలో ప్రజలకు కూటమి నాయకులు మజ్జి రాంబాబు, కురగంటి సతీష్, జామి సత్యనారాయణ,ఆర్డీవో కృష్ణ నాయక్, అర్బన్ తహశీల్దార్ లతో కలిసి బియ్యం పంపిణీ ప్రారంభించి అనంతరం ఇంటింటికీ వెళ్లి వృద్ధులు, వికలాంగులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు రేషన్ అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ గతంలో ఎండియూ వాసనాల ద్వారా ఇంటింటికీ రేషన్ బియ్యం పంపిణీ పేరుతో వైసీపీ నాయకులు రైస్ మాఫియాకు తెరలేపారని దానికి అడ్డుకట్ట వేసేందుకే ప్రజల కోరిక మేరకుకూటమి ప్రభుత్వం రేషన్ దుకాణాలు తిరిగి పునరుద్ధరించి ప్రతినెలా ఒకటి నుంచి 15వ తేదీ వరకు రేషన్ పంపిణీ చేయిస్తున్నట్లు చెప్పారు. ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ దుకాణాల్లో రేషన్ బియ్యం ఇస్తారని ఆయన తెలిపారు. ప్రజలు తమకు అనువైన వేళల్లో వెళ్ళి తెచ్చుకోవచ్చని, గతంలో మాదిరి ఎండియూ వాహనం ఎప్పుడు వస్తుందా అని పనులు మానుకుని ఇళ్ళవద్ద వేచి ఉండనవసరం లేదని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. అప్పుడు ఎండియూ వాహనం వచ్చినా సర్వర్ పని చేయడం లేదని రేషన్ ఇవ్వకుండా వెళ్ళి పోయేవారని ఆయన ఆరోపించారు. ఎండీయూ వాహనాల పేరుతో వైసీపీ రైస్ మాఫియా బియ్యం పక్కదారి పట్టించి కోట్లాది రూపాయలు దోచుకున్నారని ఆయన ఆరోపించారు. ఆ రైస్ మాఫియాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రజల కోరిక ప్రకారం మళ్ళీ రేషన్ దుకాణాల్లో రేషన్ పంపిణీ చేపట్టామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వివరించారు. 65 సంవత్సరాలు దాటిన వృద్ధులు, వికలాంగులకు 5వ తేదీలోగా ఇంటికి వెళ్ళి రేషన్ అందచేస్తారని అన్నారు. వైసీపీ వారిలా హామీలు ఇవ్వబోమని, గతంలో సన్నబియ్యం ఇస్తానన్న సన్నాసి ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు. ఇప్పుడు రేషన్ దుకాణాల్లో సర్వర్ పని చేయకపోయినా ప్రజలను ఇబ్బంది పెట్టకుండా వారి ఫోటో తీసుకుని రేషన్ ఇచ్చి పంపిస్తారని తర్వాత దానికి సంబంధించిన ప్రక్రియ పూర్తి చేస్తారని ఆయన చెప్పారు. రేషన్ దుకాణాల్లో అక్రమాలు జరగకుండా ఆర్డీవో, ఎమ్మార్వో స్థాయి అధికారుల నిఘా ఉంటుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎవరి పొట్ట కొట్టదని, ఎండియూ ఆపరేటర్ల వినతిని ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం పరిశీలించి ఏ నిర్ణయం తీసుకోవాలో ఆలోచిస్తారని ఆయన అన్నారు. ప్రజలకు సౌకర్యవంతంగా మళ్ళీ రేషన్ దుకాణాలు పునరుద్ధరించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన 1వ వార్డు లాలా చెరువు రేషన్ షాపు నెం.69, 46వ వార్డు రామదాసు పేట 62 నెం.రేషన్ డిపో, 36వ వార్డు తుమ్మలావ 24వ నెం.షాపు, 13వ వార్డు అంబేద్కర్ నగర్ షాప్ నెం.90 లను ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు రేషన్ దుకాణాలను ప్రారంభించి రేషన్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో 11వ డివిజన్ ఇంచార్జ్ కంటిపూడి రాజేంద్రప్రసాద్, రేషన్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ వి రామారావు, జిల్లా అధ్యక్షులు జామి కృష్ణ, గౌరవ అధ్యక్షులు బత్తిన నారాయణ రావు, రాజమహేంద్రవరం అర్బన్ అధ్యక్షులు నమ్మి వెంకటేశ్వరావు, కార్యదర్శి కె రమేష్, కోశాధికారి కె ఆదిరాజు, జాయింట్ సెక్రటరీ పుల్లూరి శ్రీను, చల్లా వెంకటేష్, రెవెన్యూ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ లో అందిన అర్జీలు సకాలంలో నాణ్యతతో పరిష్కరించాలి

## -చింతలపూడి ఎమ్మెల్యే రోషన్, ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



**చింతలపూడి, జూన్ 2 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిశీలించి సత్వరమే పరిష్కరించడానికే ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు. సోమవారం చింతలపూడి తహాశీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) నిర్వహించారు. జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి తో పాటు చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్ పాల్గొని ప్రజలు ఇచ్చిన అర్జీలను స్వీకరించారు. చింతలపూడి నియోజకవర్గంలో చింతలపూడి రూరల్, అర్బన్ తో పాటు పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు వచ్చి తమ సమస్యలను అర్జీల రూపంలో సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజా ఫిర్యా దుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో అందిన అర్జీలకు సత్వర పరిష్కారం అందించడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు అందించే అర్జీలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వాస్తవ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీదారులకు న్యాయం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యలే పరిష్కార లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. అధికారులు అర్జీల పరిష్కారానికి మానవత దృక్పదంతో వ్యవహరించాలన్నారు. అర్జీలపై పూర్తిస్దాయిలో పరిశీలించి సత్వరమేపరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. ఈరోజు 312 అర్జీలు వచ్చాయని, అందులో రెవిన్యూ కు సంబంధించిన అంశాలపైన, పెన్షన్లు మంజూరు కోసం, రీసర్వే, అసైన్డ్ భూములు, వైద్య ఆరోగ్యం, ఇరిగేషన్, సంబందిత అంశాలపై అర్జీలు వచ్చాయన్నారు. ఈ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 11 నెలల కాలంలో చింతలపూడి నియోజకవర్గంలో సూమారు 250 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి సిఎంఆర్ఎఫ్ కింద రూ. 3.5 కోట్లు అందించామన్నారు. అదే విధంగా రూ. 25 కోట్ల తో సిసి రోడ్లు నిర్మించామన్నారు. మరో రూ. 58 కోట్ల తో ఆర్ అండ్ బి రోడ్లు అభివృద్ధి చేశామన్నారు. అదేవిధంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అందించే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అందిన అర్జీలలో కొన్ని..చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామానికి చెందిన ఎన్. చరణ్ మోహన్ రెడ్డి తనకు 60 శాతం అంగవైకల్యం ఉన్నది. తనకు పెన్షన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ అందజేశారు. లింగపాలెం మండలం దర్మాజీగూడెం కు చెందిన పి. రాజేశ్వరరావు తమ గ్రామంలో యల్లసముద్రం అనే చెరువు ఉన్నదని, ఆ చెరువు మట్టితోను, చెట్లతోను నిండిపోయి నీరు నిల్వచేయడానికి ఆటంకంగా ఉన్నది. కావున చెరువులో పూడిక తీయాలని కోరుతూ అర్జీ అందజేశారు. చింతలపూడి మండలం, చింతలపూడి గ్రామస్థుడు బి. రమణ గ్రామంలోని ఇళ్ల కాలనీలోని రోడ్ల సమస్యను పరిష్కరించాలని కోరుతూ అర్జీ అందజేశారు. లింగపాలెం మండలం ధర్మాజీగూడెం కు చెందిన కె. ఇస్సాకు తమ గ్రామ సర్వేనెం. 260.2 లో తనకు 0.35 సెంట్లు భూమి ఉన్నదని డిస్టిబ్యూట్ రిజిష్టర్ నందు నమోదుచేసి ఉన్నారని,కావున నాభూమిని డిస్టిబ్యూట్ రిజిష్టర్ నుండి తొలగించాలని కోరుతూ అర్జీ అందజేశారు. చింతలపూడి మండలం ఎడ్లపల్లి గ్రామం యం.సత్యనారాయణ తన భూమి పంటకాలువ అని నమోదు కాబడినదని, దీనిని మార్పు చేయవల్సిందిగా అర్జీ అందజేశారు. టి. నర్సాపురంనకు చెందిన పసుమర్తి రాము తన దరఖాస్తులో చింతలపూడి నుండి టి. నర్సాపురంనకు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు గోతులతో ప్రమాదకర పరిస్థితిలో ఉందని, ప్రతీరోజు ద్విచక్ర వాహన ప్రమాదాలు జరుగురుతున్నాయని, ప్రమాదాల నివారణకు రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని కోరారు. సమస్య ను పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని రహదారులు, భవనాల శాఖ ఎస్ఈ ని కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పిడి ఆర్.విజయరాజు,డి సి వో శ్రీనివాస్,జడ్పీ సీఈఓ భీమేశ్వరరావు,డి ఎస్ పి రవిచంద్ర,బీసీ కార్పొరేషన్ ఈడి ఎన్.పుష్పలత,జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఆర్వి నాగరాణి,డి సి హెచ్ ఎస్ పాల్ సతీష్ కుమార్, ఎల్ డి యం డి.నీలాద్రి, జిల్లా హౌసింగ్ అధికారి జి.సత్యనారాయణ, ఎస్ సి కార్పొరేషన్ ఈడీ యం.ముక్కంటి, వివిధ శాఖల జిల్లా అధికారులు, యంపిడివో యం.మురళీకృష్ణ, తహసీల్దార్ ప్రమద్వర, మున్సిపల్ కమిషనర్ ఏ.రాంబాబు, స్దానిక ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో అర్జీదారులు పాల్గొన్నారు.

# రెడ్ బుక్ కాదు బ్లడ్ బుక్

## -వెన్నుపోటు దినోత్సవం పోస్టర్ ఆవిష్కరించిన మాజీ ఎంపీ భరత్





**రాజమహేంద్రవరం, జూన్ 2(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగానికి నిదర్శనం నడిరోడ్డుపై యువకులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడమేనని మాజీ ఎంపీ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ వ్యాఖ్యానించారు. ఇది రెడ్ బుక్కా, బ్లడ్ బుక్కా అని జాతీయ మీడియాలో ఎపి గురించి అడుగుతున్నారని ఆయన అన్నారు. శిక్షించడానికి న్యాయస్థానాలు ఉండగా, పోలీసులు ఇలా వ్యవహరిస్తే ఇక ప్రజాస్వామ్యం ఉన్నట్టా లేనట్టా అని ఆయన ప్రశ్నించారు. జూన్ 4వ తేదీన జరగబోయే వెన్నుపోటు దినోత్సవం పోస్టర్ ను స్థానిక వి ఎల్ పురం, మార్గాని ఎస్టేట్స్. వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ కార్యాలయంలో సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా భరత్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెనాలిలో యువకులపై విచక్షణారహితంగా లాఠీలతో కొట్టిన ఘటన గడవకముందే అదే తెనాలిలో ఒక గోల్డ్ స్మిత్ ని కూడా వేధించడం వలన అతడు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన చెందారు. అసలు రాష్ట్రంలో జరుగుతున్న తీరు దారుణంగా ఉందన్నారు. పోలీసులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడం ఏమిటని భరత్ నిలదీశారు. ఇక కోర్టులెందుకన్నారు. నిజంగా తప్పుచేస్తే కోర్టులో నిరూపించి అవసరమైతే ఉరి శిక్ష వేయండి అంతేకాని, ఇలా రోడ్డుమీద చిత్రవధ చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఎండియు ఆపరేటర్లతో చేసుకున్న ఒప్పందం ఇంకా రెండేళ్లు ఉన్నప్పటికీ రద్దు చేసి, సరుకులకు రేషన్ షాపుల దగ్గరకే రమ్మనడం శోచనీయమని భరత్ విమర్శించారు. రేషన్ షాపుల దగ్గరకు కూడా వెళ్లకుండా ప్రజలను సోమరుపోతులను చేసేశారని కొందరు కుహనా మేధావులు చర్చలు పెట్టిమరీ చెప్పడం వింతగా ఉందన్నారు. నేరుగా ఇంటికే రేషన్ అందించే విధంగా ఎండియు ఆపరేటర్ల వ్యవస్థను జగన్ మోహన్ రెడ్డి తీసుకొచ్చారని, ఒకవేళ ఇంటింటికి కాకపోయినా వీధి చివర వాహనం ఆపి ఇస్తే తప్పేంటని ఆయన నిలదీసారు. రేషన్ షాపుల దగ్గర క్యూ కట్టాల్సిన దుస్థితి కల్పించడం ఎంతవరకు సమంజసమని భరత్ ప్రశ్నించారు. రేషన్ షాపుల దగ్గరకు వచ్చి ప్రజలు ఏవిధంగా ఇక్కట్లకు గురవుతున్నారో ఒకసారి గమనించాలని క్లిప్పింగ్స్ ను భరత్ ప్రదర్శించారు. పెద్ద పెద్ద క్యూలైన్లు, గాలి ఆడక విసురుకోవడం, ఎండలో నిలబడ్డం వంటి ఘటనలు చూస్తున్నామన్నారు ముందు ముందు ఇంకా ఎలాంటి ఇబ్బందులు పడతారోనన్నారు. ఇప్పటికే కరోనా కేసులు చూస్తున్నామని, ఇంకా పెరిగితే ఎలాంటి పరిస్థితులు నెలకొంటాయో ఒకసారి గమనించాలన్నారు. ప్రజలకు సౌకర్యంగా ఉన్న ఎండియు ఆపరేటర్ల వ్యవస్థ కోసం న్యాయపరమైన పోరాటం చేస్తామన్నారు. ఒకప్పక ప్రజల సౌకర్యం తీసేసి, మరోపక్క ఎండియు ఆపరేటర్లను రోడ్డున పడేశారని భరత్ విమర్శించారు. కోర్టులో గడువు కోరే స్థాయికి ప్రభుత్వ న్యాయవాదులు వచ్చారంటే ఈ అంశం ప్రభుత్వానికి చెంప పెట్టులాంటిదన్నారు. ఇక రాష్ట్రంలోని 175నియోజక వర్గాల్లో జూన్ 1వ తేదీన రేషన్ షాపులు తెరుచుకుంటే, రాజమండ్రిలో మాత్రం తెరవలేదని భరత్ ఎద్దేవా చేసారు. కారణం ఏంటని ఆరా తీస్తే, ఎమ్మెల్యే కొడుకు పుట్టినరోజుకు వెళ్లారని వచ్చేవరకు రేషన్ షాపులు తెరుచుకోలేదని తెల్సిందన్నారు. మరీ ఇంత ఘోరమా అని ఆయన వాపోయారు. లక్షలమంది మహిళలున్న రాజమండ్రిలో ఒకటో తేదీన రేషన్ తీసుకోవాలని అనుకుంటారని ఎమ్మెల్యేకి తెలీదా, రాజమండ్రి మీ సొంత జాగీరు అనుకుంటున్నారా మీరు ఊళ్ళో లేకపోతె రేషన్ షాపులు తీయకూడదా ? మరీ ఇంత అన్యాయమా, ఇదేమన్నా రాచరికమా అని భరత్ నిలదీశారు. డిప్యూటీ సీఎం ఇలాఖాలో మంత్రి ఎక్కడ నుంచో వచ్చి రేషన్ షాపులు ప్రారంభిస్తే, ఇక్కడ ఎందుకు ప్రారంభించకుండా చేసారు అని భరత్ సూటిగా ప్రశ్నించారు. మద్యం షాపుల మాటున పర్మిట్ లేని రూములు పెట్టి తాగిస్తున్నారని భరత్ విమర్శించారు. రాజమండ్రి నగరంలో తాడితోట తదితర ప్రాంతాల్లో మద్యం షాపుల పక్కన భాగోతం అంటూ ఆయన క్లిప్పింగ్స్ చూపించారు. ఇక్కడే కాకుండా రాష్ట్రంలో ఇలా 60వేల బెల్ట్ షాపులున్నాయన్నారు. రాత్రి పగలు తేడా లేకుండా యువతను మద్యం మత్తులో ఉంచుతున్నారని భరత్ అన్నారు. గుంటూరు లోని పొన్నూరు రోడ్డులో ఫైర్ స్టేషన్ దగ్గర మద్యం తగిన వారి తీరుని క్లిప్పింగ్స్ ప్రదర్శించారు. ఇలా చేస్తూ మంచి ప్రభుత్వం అని చెప్పుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేసారు. రాజమండ్రిలో పర్మిట్ లేని మద్యం రూములన్నీ మూసివేయించాలని ఎక్సయిజ్ అధికారులను భరత్ డిమాండ్ చేసారు. లేకుంటే మేమే వెళ్లి బంద్ చేయిస్తామని ఆయన హెచ్చరించారు. డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వక ఇవ్వక ఇన్నాళ్లకు ఇచ్చారని, అయితే ఐదు లక్షల మంది ఆశావహులు పరీక్షలు రాయబోతున్నారని, కనీసం 90రోజులు సమయం ఇవ్వాలని అడిగితె, 40రోజుల్లో పరీక్ష పెట్టేస్తే ఎలాగని భరత్ ప్రశ్నించారు. సమయం ఇవ్వకుండా ఇలా చేయడం దారుణమన్నారు. సమయం ఇవ్వకపోతే మధ్య తరగతి కుటుంబాలకు చెందిన ఆశావహులు ఏదో పనిచేసుకుంటూ ఉంటారని, సమయం ఇవ్వకుండా చేస్తే, వాళ్ళు పరీక్షలు ఎలా రాస్తారని ఆయన ప్రశ్నించారు. మూడు నెలల సమయం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు.ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలు ఊదరగొట్టారని, అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా అమలు చేయకపోవడంతో ఏ వర్గం ప్రజలూ సంతోషంగా లేరని భరత్ పేర్కొన్నారు. ప్రజలను నమ్మించి, వంచించి అధికారం పీఠం ఎక్కారని ఆయన పేర్కొన్నారు. అందుకే జూన్ 4న వెన్నుపోటు దినం గా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. పార్టీ నాయకులూ, కార్యకర్తలు, ప్రజలు హాజరు ఈ ఆందోళనలో పాల్గొనాలని కోరారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక
SPORTS NEWS
https://epaper.teluguraastram.com


## ఐపీఎల్ 2025 ఫైనల్‌కు వర్షం ముప్పు!

# మళ్లీ ఆ సీన్ రిపీట్ అవుతుందా?

**అహ్మదాబాద్ : ఐపీఎల్ 2025 సీజన్ ముగింపు దశకు వచ్చేసింది. జూన్ 3న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగే ఫైనల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ తలపడనున్నాయి. ఈ రెండు జట్లు ఇప్పటివరకు టైటిల్స్ గెలవలేదు. కాబట్టి.. ఈ సారి కొత్త ఛాంపియన్‌ను చూడబోతున్నాం. ఇదిలా ఉంటే.. ఈ కీలక మ్యాచ్‌కు వరుణుడు ఆటంకం కలిగించే అవకాశముందని అహ్మదాబాద్ వాతావరణ శాఖ చెబుతోంది. "రోజంతా (మంగళవారం) ఆకాశం మేఘావృతమై ఉండే అవకాశం ఉంది. అహ్మదాబాద్, సమీప ప్రాంతాలలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్సుంది. ఉష్ణోగ్రత దాదాపు 37 డిగ్రీలు ఉండొచ్చు' అని అహ్మదాబాద్ వాతావరణ శాఖ డైరెక్టర్ అరుణ్‌కుమార్ దాసనే పేర్కొన్నారు.**



### రిజర్వ్ డే ఉందా?

వాస్తవానికి ఈ సారి ఫైనల్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో నిర్వహించాల్సింది. అయితే, వర్షాకాలం ప్రారంభమవడంతో కోల్‌కతాలో భారీ వర్షాలు కురుస్తుండటంతో ఫైనల్ వేదికను అహ్మదాబాద్‌కు మార్చారు. అయితే, ఇక్కడ కూడా వరుణుడి గండం తప్పట్లేదు. పంజాబ్, ముంబయి మధ్య క్వాలిఫయర్–2 వర్షం కారణంగా దాదాపు రెండు గంటలు ఆలస్యంగా ప్రారంభమైంది. ఫైనల్ మ్యాచ్ కూడా వర్షం ఆటంకం కలిగించే అవకాశం ఉండటంతో అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు. అయితే, ఫైనల్ మ్యాచ్‌కు రిజర్వ్ డే ఉంది. ఒకవేళ మంగళవారం భారీ వర్షం కురిసి ఆట సాధ్యం కాకపోతే మరుసటి రోజు (జూన్ 4న) మ్యాచ్‌ను నిర్వహిస్తారు. ఒకవేళ రిజర్వ్ డే రోజు కూడా వర్షం వల్ల మ్యాచ్ జరగకపోతే లీగ్ స్టేజ్‌లో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన జట్టును ఛాంపియన్‌గా ప్రకటిస్తారు.


### అప్పుడు అహ్మదాబాద్‌లోనే

2023 సీజన్ ఫైనల్‌కు అహ్మదాబాద్ ఆతిథ్యమిచ్చింది. అప్పుడు గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్ ఫైనల్ ఆడాయి. ఈ మ్యాచ్‌కు వరుణుడు తీవ్ర ఆటంకం కలిగించాడు. షెడ్యూల్ ప్రకారం మే 28న మ్యాచ్ జరగాల్సింది. కానీ, భారీ వర్షం కురవడంతో ఒక్క బంతి పడకుండా ఆటను రద్దు చేశారు. దీంతో మ్యాచ్ రిజర్వ్ డేకు వెళ్లింది. అప్పుడు కూడా పలుమార్లు ఆటకు వర్షం అంతరాయం కలిగించింది. తొలుత గుజరాత్ 214/4 స్కోరు చేసింది. తర్వాత భారీ వర్షం కురవడం వల్ల చెన్నై ఇన్నింగ్స్‌ను 15 ఓవర్లకు కుదించారు. డక్‌వర్త్ లూయిస్ 171 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించారు. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో టార్గెట్‌ని సీఎస్కే 5 వికెట్లు కోల్పోయి చివరి బంతికి ఛేదించి ఐదోసారి ఛాంపియన్‌గా అవతరించింది. అయితే, ఈ సారి వరుణుడు కరుణించాలని, మ్యాచ్ రిజర్వ్ డే వరకు వెళ్లొద్దని అభిమానులు కోరుకుంటున్నారు.

# శ్రేయస్ అయ్యర్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు

### హార్దిక్ పాండ్య

**ముంబయి : ఐపీఎల్ 2025 సీజన్ క్వాలిఫయర్– 2లో భాగంగా ముంబయి ఇండియన్స్, పంజాబ్ కింగ్స్ మధ్య అహ్మదాబాద్ వేదికగా ఆదివారం మ్యాచ్ జరిగింది. ఈ పోరులో పంజాబ్ కింగ్స్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. వర్షం కారణంగా రెండు గంటలు ఆలస్యంగా ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో తొలుత ముంబయి బ్యాటింగ్‌కు దిగింది. 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేయగలిగింది. లక్ష్య ఛేదనలో పంజాబ్ కింగ్స్ అదరగొట్టింది. మరో ఓవర్ మిగిలి ఉండగానే 5 వికెట్ల నష్టానికి 207 పరుగులు చేసింది. దీంతో ముంబయి ఇంటిముఖం పట్టింది. ఐపీఎల్ ఫైనల్స్‌లో పంజాబ్ కింగ్స్ మంగళవారం అహ్మదాబాద్ వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడనుంది.**



పంజాబ్, ముంబయి మ్యాచ్ అనంతరం హార్దిక్ పాండ్య మాట్లాడాడు. శ్రేయస్ అయ్యర్ చక్కగా బ్యాటింగ్ చేశాడని, తమ బౌలర్లు అనుకున్న మేరకు రాణించలేకపోయారని అన్నాడు. 'శ్రేయస్ అయ్యర్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. అవకాశాలను సద్వినియోగం చేసుకొని పరుగులు రాబట్టాడు. మా జట్టు మంచి స్కోరే చేసింది. కానీ మా బౌలింగ్ యూనిట్ అనుకున్నవిధంగా విజయం సాధించలేకపోయింది. మేం అనుకున్నట్లుగా మా ప్రణాళికలను అమలు చేయలేకపోయాం. కీలక సమయంలో బుమ్రా సేవలను సరిగా ఉపయోగించుకోలేకపోయాం' అని హార్దిక్ పాండ్య అన్నాడు. ఈ మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్ 212.20 స్ట్రైక్‌రేట్‌తో 41 బంతుల్లో 87 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఇందులో 5 ఫోర్లు, 8 సిక్స్‌లు ఉన్నాయి. అంటే ఏకంగా 68 పరుగులు.. ఫోర్లు, సిక్స్‌ల ద్వారానే సాధించాడు.

## 33 ఏళ్లకే అంతర్జాతీయ క్రికెట్‌కు

# హెన్రిచ్ క్లాసెన్ రిటైర్మెంట్

**సౌతాఫ్రికా : సౌతాఫ్రికా స్టార్ బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ షాకింగ్ నిర్ణయం తీసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రకటించాడు. క్లాసెన్ వయసు ప్రస్తుతం 33 ఏళ్ల 307 రోజులు మాత్రమే. సౌతాఫ్రికాకు ఆడటం తనకు దక్కిన గొప్ప గౌరవమని పేర్కొన్నాడు. ఇన్నాళ్లు తనకు మద్దతుగా నిలిచిన సహచరులతోపాటు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపాడు.**



అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు చెప్పడంతో ఇకపై కుటుంబంతో మరింత ఎక్కువ సమయం గడుపుతానని పేర్కొన్నాడు. క్లాసెన్ సౌతాఫ్రికా తరఫున నాలుగు టెస్టులు ఆడి 104 పరుగులు, 60 వన్డేల్లో 2141 రన్స్, 58 టీ20లు ఆడి 1000 పరుగులు చేశాడు. క్లాసెన్ ఇటీవల ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ తరఫున ఆడాడు. ఇవాళే ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ మ్యాక్స్‌వెల్ కూడా వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే.

# వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించిన మ్యాక్స్‌వెల్




**ఆసీస్ : ఆస్ట్రేలియన్ స్టార్ ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ అంతర్జాతీయ వన్డే క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. గత కొన్నేళ్లుగా మ్యాక్స్‌వెల్ తరచూ గాయాలపాలవుతున్నాడు. 2027లో వన్డే వరల్డ్‌కప్ నేపథ్యంలో యువకులకు అవకాశం ఇవ్వడం కోసం తాను తప్పుకుంటున్నట్లు మ్యాక్స్‌వెల్ తెలిపాడు. ఇక తన దృష్టి టీ20 ఫార్మాట్ మీద నిలపనున్నట్లు వెల్లడించాడు. 2026లో జరగనున్న టీ20 వరల్డ్‌కప్‌లో ఆడాలనుకుంటున్నట్లు వివరించాడు.**

'నేను సెలక్టర్లతో మాట్లాడాను. 2027 వన్డే వరల్డ్ కప్ ఆడతాననుకోవట్లేదని వారికి వివరించా. నా స్థానంలో వేరొకరికి అవకాశం ఇవ్వడానికి ఇదే సరైన సందర్భం అని చెప్పా. అప్పుడే వారికి నిలదొక్కుకోవడానికి సమయం దొరుకుతుంది. నాలో ఆట మిగిలి ఉన్నంతవరకు నేను తప్పుకోబోనని గతంలో చెప్పాను. కానీ నా స్వార్థం కోసం కేవలం ఒకటి, రెండు సిరీస్‌లు మాత్రమే ఆడలేను. రానున్న వన్డే వరల్డ్ కప్ కోసం జట్టు కూర్పు ఎంత ముఖ్యమో నాకు తెలుసు. అందుకే ఇప్పుడు ఈ నిర్ణయం తీసుకుంటున్నా' అని మ్యాక్స్‌వెల్ వివరించాడు.

36 ఏళ్ల ఈ ఆసీస్ ఆటగాడు ఇప్పటివరకు 149 వన్డే మ్యాచ్‌లు ఆడాడు. 33.81 యావరేజ్, 126.70 స్ట్రైక్‌రేట్‌తో 3,990 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు సెంచరీలున్నాయి. మ్యాక్స్‌వెల్‌కు వన్డేల్లో అత్యధిక స్కోరు 201 నాటౌట్. 2023లో అఫ్గనిస్థాన్ మీద ఈ ఘనత సాధించాడు. అలాగే అతడు బౌలింగ్‌లోనూ ఆఫ్‌స్పిన్‌తో 77 వికెట్లు తీసుకున్నాడు. మొత్తంగా 91 క్యాచ్‌లు ఒడిసిపట్టాడు.

# క్వార్టర్స్‌లో స్వితోలినా



**పారిస్ : ఉక్రెయిన్ స్టార్ స్వితోలినా అదరగొట్టింది. పోరాట స్ఫూర్తి ప్రదర్శించిన ఆమె ఫ్రెంచ్ ఓపెన్లో క్వార్టర్‌ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఆదివారం దాదాపు రెండున్నర గంటలపాటు సాగిన మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్స్‌లో 13వ సీడ్ స్వితోలినా 4-6, 7-6 (8-6), 6-1తో నాలుగోసీడ్, గతేడాది రన్నరప్ జేస్మిన్ పాలిని (ఇటలీ)ని కంగుతినిపించింది. తొలి సెట్ కోల్పోయి.. రెండో సెట్లో 1-4తో వెనుకబడిన దశ నుంచి స్వితోలినా గొప్పగా పుంజుకుంది.**

రెండో సెట్లో మూడు మ్యాచ్ పాయింట్లు కాచుకున్న ఆమె.. ఈ సెట్‌ను టైబ్రేకర్‌కు మళ్లించింది. టైబ్రేకర్‌లో పోరాడి సెట్‌ను గెలుచుకుంది. నిర్ణయాత్మక మూడో సెట్లో పాలిని తేలిపోయింది. ప్రత్యర్థి తడబాటుతో 4–0తో ఆధిక్యంలోకి వెళ్లిన స్వితోలినా తేలిగ్గా సెట్‌తో పాటు మ్యాచ్‌ను దక్కించుకుంది. ఈ మ్యాచ్‌లో ఆమె 2 ఏస్‌లతో పాటు 37 విన్నర్లు కొట్టింది. క్వార్టర్స్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ స్వైటెక్ (పోలెండ్)తో స్వితోలినా తలపడనుంది. మరో ప్రిక్వార్టర్స్‌లో అయిదోసీడ్ స్వైటెక్ 1–6, 6–3, 7–5తో పన్నెండో సీడ్ రిబకినా (కజకిస్థాన్)పై కాస్త కష్టంగా నెగ్గింది. తొలి సెట్ కోల్పోయినా.. పట్టుదలగా నిలిచిన స్వైటెక్ తర్వాతి రెండు సెట్లు నెగ్గి ముందంజ వేసింది. ఈ క్రమంలో ఆమె 29 విన్నర్లు కొట్టింది. టాప్‌సీడ్ సబలెంకా (బెలారస్) కూడా క్వార్టర్స్ చేరింది. ఆమె 7–5, 6–3తో అనిసిమోవా (అమెరికా)ను ఓడించింది. జెంగ్ (చైనా) కూడా తుది ఎనిమిదిలో అడుగు పెట్టింది. ఈ ఎనిమిదో సీడ్ 7–6 (7–5), 1–6, 6–3తో సంసోవా (రష్యా) పోరాటానికి తెరదించింది.

అల్కరాస్ ముందంజ: డిఫెండింగ్ ఛాంపియన్ కార్లోస్ అల్కరాస్ (స్పెయిన్) క్వార్టర్స్‌లో ప్రవేశించాడు. పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్స్‌లో ఈ రెండోసీడ్ 7–6 (10–8), 6–3, 4–6, 6–4తో షెల్టాన్ (అమెరికా)ను ఓడించాడు. మ్యాచ్‌లో అతడు 5 ఏస్‌లతో పాటు 43 విన్నర్లు కొట్టాడు. అమెరికా కుర్రాడు టామీ పాల్ క్వార్టర్స్‌కు దూసుకెళ్లాడు. అమెరికా కుర్రాళ్లు టామీ పాల్, టియాఫో కూడా క్వార్టర్స్ చేరారు. పాల్ 6–3, 6–3, 6–3తో పాపిరిన్ (ఆస్ట్రేలియా)ను ఓడించగా.. టియాఫో 6–3, 6–4, 7–6 (7–4)తో అల్ట్‌మైర్ (జర్మనీ)పై నెగ్గాడు. టైటిల్ ఫేవరెట్లలో ఒకడైన సెర్బియా స్టార్ నొవాక్ జకోవిక్ ప్రిక్వార్టర్స్ చేరాడు. ఈ ఆరో సీడ్ 6–3, 6–4, 6–2తో మిసోలిచ్ (ఆస్ట్రియా)ను ఓడించాడు. ఒకవైపు ఈ మ్యాచ్ జరుగుతుండగా మరోవైపు స్టేడియంలో అభిమానులు ఫోన్లలో పీఎస్‌జీ–మిలాన్ మధ్య ఛాంపియన్స్ లీగ్ ఫుట్‌బాల్ టోర్నీ ఫైనల్ చూస్తూ కనిపించారు. పీఎస్‌జీ గోల్ కొట్టినప్పుడల్లా స్టేడియం అరుపులు, కేకలతో దద్ధరిల్లింది. "నా మ్యాచ్ సాగుతున్నప్పుడు అభిమానులు ఛాంపియన్స్ లీగ్ ఫైనల్ చూశారు. గోల్ కొట్టినప్పుడల్లా వారి అరుపులు విన్నా. ఇలా చాలాసార్లు జరిగింది" అని జకోవిచ్ తెలిపాడు.


CINIMA NEWS
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

# శ్రీవారిని దర్శించుకున్న సోనూ సూద్



ప్రముఖ నటుడు, మానవతావాది సోనూ సూద్ తిరుమల శ్రీవారి దివ్య దర్శనాన్ని పొందారు. ఈరోజు తెల్లవారుజామున తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్న ఆయన, ఆలయంలో వైభవంగా నిర్వహించిన వేద ఆశీర్వచన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అధికారులు ఆయనకు స్వామివారి తీర్థ ప్రసాదాలు, శేషవస్త్రం అందజేశారు. 25 ఏళ్ల అనుబంధంతిరుమల పట్ల సోనూ సూద్ అభిమానంతిరుమలలో దర్శనానంతరం మీడియాతో మాట్లాడిన సోనూ సూద్ "నేను మొదటిసారి తిరుమల శ్రీవారిని దర్శించినది 25 ఏళ్ల క్రితం. అప్పటి నుండి నాకు స్వామివారిపై అపారమైన భక్తి, నమ్మకం ఏర్పడింది. ప్రతి ముఖ్య ఘట్టంలో ఆయన ఆశీస్సులు తీసుకోవడానికే వచ్చాను" అంటూ భావోద్వేగంగా స్పందించారు. ఈరోజు నేను నా కుటుంబంతో కలిసి ఇక్కడికి వచ్చాను. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రపంచ శ్రేయస్సు కోసం స్వామివారిని ప్రార్థించాను. మేము ఒక కొత్త ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తున్నాం. 'నంది' అనే పేరుతో తెరకెక్కనున్న ఈ కొత్త చిత్రంలో నేను నటించడంతో పాటు దర్శకత్వం కూడా వహిస్తున్నా. ఇది త్వరలో ప్రారంభమవుతుంది" అని వెల్లడించారు. ఈ సినిమా గురించి ఇతర వివరాలు వెల్లడించకుండా, త్వరలో షటింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు. కోవిడ్ సమయంలో నిరుద్యోగులు, వలస కార్మికుల కోసం చేస్తున్న సేవా కార్యక్రమాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన సోనూ సూద్, ఇప్పుడు తన నటన జీవితంలో మరో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతున్నారు. నటుడిగానే కాదు, మానవతా సేవా దృక్పథం కలిగిన వ్యక్తిగా ఆయన పేరు తెచ్చుకున్నారు.

# రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యలపై అలీ సంచలన వ్యాఖ్యలు





ప్రముఖ కమెడియన్ అలీ, ఇటీవల సీనియర్ నటుడు రాజేంద్రప్రసాద్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ చేసిన వ్యాఖ్యలు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఈ వివాదానికి తెరతీయబడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రప్రసాద్, సహనటుడు అలీపై కొంత వ్యంగ్యంగా, సరదాగా మాట్లాడిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో పెద్దదిగా మారాయి. అయితే ఈ వ్యాఖ్యలపై అలీ చేసిన స్పందన మాత్రం చాలా విలక్షణంగా, గంభీరంగా ఉంది. రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యలపై పలువురు విమర్శలు గుప్పించారు. రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యలపై అలీ స్పందన:అలీ ఈ వ్యవహారంపై మాట్లాడుతూ, కృష్ణారెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా రాజేంద్రప్రసాద్ గారికి మాట తూలింది. ఆయన సరదాగా అన్నారు. దీన్ని తీసుకుని మీడియా మిత్రులు వైరల్ చేస్తున్నారు" అని అలీ అన్నారు. రాజేంద్రప్రసాద్ మంచి కళాకారుడని, ప్రస్తుతం ఆయన తీవ్ర దుఃఖంలో ఉన్నారని కూడా అలీ చెప్పారు కూతురి మృతికి భావోద్వేగ స్పందన:అలీ రాజేంద్రప్రసాద్ మానసిక స్థితిని గుర్తు చేస్తూ, "ఆయన అమ్మ లాంటి కూతురు గాయత్రి, 2024 అక్టోబర్ 5న అనారోగ్యంతో మరణించింది. అది ఆయన జీవితాన్ని తుడిచిపెట్టేసింది. అలాంటి ఒక తండ్రిగా ఆయన మనోభావాలను అర్థం చేసుకోవాలి" అని మీడియా సహా ప్రేక్షకులకు విజ్ఞప్తి చేశారు.

# ఉస్తాద్ భగత్ సింగ్ నుంచి శ్రీలీలా ఔట్? షాకింగ్ న్యూస్.. కానీ



యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ శ్రీలీలా గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన పని లేదు. ఏర్లీ ఏజ్ లోనే హీరోయిన్ గా సక్సెస్ అందుకొని దుమ్ములేపుతోంది. స్టార్ హీరోలకు జోడీ నటించి తను కూడా స్టార్ స్టేటస్ ను సొంతం చేసుకుంది. ఇప్పటికే సూపర్ స్టార్ మహేశ్ బాబు సరసన ఈ క్రేజీ బ్యూటీ గుంటూరు కారం చిత్రంలో నటించిన సంగతి తెలిసిందే. అలాగే శ్రీలీలా చేతిలో ఉన్న మరో బిగ్ ప్రాజెక్ట్ 'ఉస్తాద్ భగత్ సింగ్'. ఈ చిత్రంలో శ్రీలీలా పవన్ కళ్యాణ్ సరసన నటిస్తున్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఉస్తాద్ భగత్ సింగ్ నుంచి ఇంట్రెస్టింగ్ అప్డేట్ అందుతుంది.

## ఉస్తాద్ భగత్ సింగ్ నుంచి శ్రీలీలా తప్పుకుందా?

పవన్ కళ్యాణ్ – హరీశ్ శంకర్ కాంబినేషన్ లో రెండో సారి రూపుదిద్దుకుంటున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. ఈ చిత్రం ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సింది. కానీ పవర్ స్టార్ పొలిటికల్ ప్రొగ్రామ్స్ కారణంగా ఆలస్యం అవుతూ వచ్చింది. 2022లోనే ఈ చిత్రాన్ని అనౌన్స్ చేశారు. కొంత మేర షటింగ్ కూడా జరిపారు. ఆ తర్వాత హోల్డ్ లో పెట్టారు. ఈ క్రమంలోనే శ్రీలీలా కూడా ప్రాజెక్ట్ నుంచి తప్పుకుందనే సందేహాలు వస్తున్నాయి. వీకీపీడియా లాంటి ప్రముఖ సంస్థ శ్రీలీలా ఫిల్మోగ్రఫీలో లిస్ట్ నుంచి ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రాన్ని తొలగించడం ఇప్పుడు హాట్ టాపిక్ గ్గా మారింది. గతంలో ఈ ప్రాజెక్ట్ పేరు కనిపించినా ఇప్పుడు కనిపించడం లేదు.

## శ్రీలీలా షటింగ్ కు రెడీ..

మరోవైపు శ్రీలీలా ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకుందనే సందేహాలను అటు ఉంచితే... జూన్ నెలలోనే ఉస్తాద్ భగత్ సింగ్ చిత్ర షటింగ్ ప్రారంభం కానుందని, మళ్లీ సెట్స్ పైకి వెళ్ళనుంని గాసిప్ వినిపిస్తోంది. ఇందుకోసం శ్రీలీలాతో చిత్రీకరించాల్సిన సీన్లకు ఆమె నుంచి భారీ మొత్తంలో డేట్స్ కూడా తీసుకున్నారని అంటున్నారు. శ్రీలీలా కూడా తన బాలీవుడ్ ప్రాజెక్ట్స్ ను పక్కన పెట్టి మరీ పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రానికి డేట్స్ ఇచ్చిందని అంటున్నారు. దీనిపై మున్ముందు ఎలాంటి అప్డేట్స్ వస్తుందనేది వేచి చూడాలి.






# కమల్ వివాదంలో ఇరుక్కున్న శివరాజ్ కుమార్.. అప్పుడు చప్పట్లు కొట్టలేదంటూ వివరణ



థగ్ లైఫ్ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా కర్ణాటకలో జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్ లో స్టార్ హీరో కమల్ హాసన్ చేసిన కామెంట్స్ కన్నడ నాట ఎంత పెద్ద దుమారం రేపాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తమిళం నుంచి కన్నడ పుట్టిందని ఆయన వ్యాఖ్యానించడంతో దీనిపై రాజకీయ నేతలు, నెటిజన్లు, ఫిల్మ్ ఛాంబర్ సభ్యులు, కన్నడ ప్రజలు కమల్ హాసన్ క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. భాష చరిత్ర గురించి ఎంతో మంది చరిత్రకారులు తనకు చెప్పారని , తాను చేసిన వ్యాఖ్యలలో మరో ఉద్దేశం లేదంటూ కమల్ వ్యాఖ్యానించారు. ఈ వివాదం నేపథ్యంలో కమల్ హాసన్ తాజా చిత్రం 'థగ్ లైఫ్' ప్రదర్శనను నిషేధిస్తున్నట్లు ది కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రకటించింది. దాంతో కమల్ హాసన్ తాజాగా కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. థగ్ లైఫ్‌ను రాష్ట్రంలో విడుదల చేసి ప్రదర్శించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ వేశారు. తన నిర్మాణ సంస్థ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ద్వారా పిటిషన్ దాఖలు చేశారు . అయితే కమల్ మాట్లాడుతున్నప్పుడు శివరాజ్ కుమార్ చప్పట్లు కొడుతున్నట్టుగా కొన్ని వీడియోలలో కనిపించగా, ఆ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. కమల్ చేసిన తప్పుడు కామెంట్స్‌ని శివరాజ్ ప్రోత్సహిస్తున్నారని కొందరు నెటిజన్లు మండిపడడంతో దానిపై శివరాజ్ కుమార్ క్లారిటీ ఇచ్చారు. ప్రతి భాషకూ గౌరవం ఉంటుంది. నా మాతృభాష కన్నడ. దానికి నా జీవితం కూడా అంకితం చేయడానికి సిద్ధం. ఇది నేను ఎన్నోసార్లు చెప్పాను. కమల్ హాసన్ గురించి మాట్లాడే హక్కు నాకు లేదు. ఆయన నా ఫేవరెట్ స్టార్. ఆయన సీనియర్, నేను అభిమానిగా చూస్తాను. అయితే ఈవెంట్‌లో కమల్ హాసన్ ఆ వ్యాఖ్యలు చెసినప్పుడు నేను క్లాప్స్ కొట్టలేదు. వేరే ఎవరో మాట్లాడుతున్న సమయంలో నేనే క్లాప్ చేశాను. కానీ ఎడిటింగ్‌లో ఆ దృశ్యం తప్పుగా చూపించారు. అప్పుడు ఏం జరుగుతుందో కూడా నాకు అర్థం కాలేదని అన్నారు. కమల్ హాసన్ క్షమాపణలు చెప్పాలని తాను చెప్పకూడదని శివరాజ్ కుమార్ అన్నారు.

# తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌ను ఆశ్రయించిన నిర్మాత ఏఎం రత్నం.. టికెట్ల ధరల పెంపు, అదనపు షోల కోసం రిక్వెస్ట్..!





పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న చిత్రం హరిహర వీరమల్లు. ఈ మూవీ జూన్ 12న విడుదల కానున్నది. ఈ క్రమంలో మూవీ నిర్మాత ఏఎం రత్నం తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌ను ఆశ్రయించారు. హరిహర వీరమల్లు టికెట్ ధరల పెంపుతో పాటు అదనపు షోల అనుమతికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని సంప్రదించాలని ఏఎం రత్నం కోరారు. ఈ మేరకు ఛాంబర్ అధ్యక్షుడు భరత్ భూషణ్‌ను కలిసి లేఖను సమర్పించారు. ఏపీ డిప్యూటీ సీఎం సూచనల మేరకు నిర్మాత ఫిల్మ్ చాంబర్‌ను సంప్రదించారు. ఇదిలా ఉండగా.. ఇటీవల థియేటర్ల మూసివేత వ్యవహారం విషయంలో పెద్ద రగడ జరిగిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. టికెట్ల ధరల పెంపు కోసం వ్యక్తిగతంగా రావొద్దని స్పష్టం చేశారు. తన సినిమా టికెట్ల ధర పెంపు కోసమైనా ఫిల్మ్ చాంబర్ ద్వారానే రావాల్సిందేనన్నారు. అలా వస్తేనే సినిమా పరిశ్రమలో ఐక్యత పెరుగుతుందని.. హరిహర వీరమల్లు మూవీ అయినా సరే నిర్మాత వ్యక్తిగతంగా కాకుండా ఫిల్మ్ ఛాంబర్ ద్వారానే రావాలన్నారు. ఫిల్మ్ ఛాంబర్ ద్వారానే వచ్చి అర్జీ పెట్టి సంప్రదింపులు జరపాలని సూచించారు. ఫిల్మ్ ఇండస్ట్రీలో అందరూ సమానమే. నిర్మాత వ్యక్తిగతంగా కాకుండా చలనచిత్ర మండలి ద్వారా వస్తేనే అందరికీ సమ న్యాయం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు ఎవరికి ఎలాంటి బేధాలు చూపించలేదన్నారు. టికెట్ల ధరల పెంపుపై కూడా పునరాలోచన చేస్తామని.. ఎలా పడితే అలా కాకుండా నిర్దిష్ట స్థాయిలోనే ధరలు పెంచేందుకు ప్రయత్నాలు చేస్తామన్నారు. ఈ క్రమంలోనే నిర్మాత ఏఎం రత్నం ఫిల్మ్ ఛాంబర్‌ని ఆశ్రయించారు. పవన్ కల్యాణ్ హీరోగా చారిత్రక నేపథ్యంలో భారీ యాక్షన్ అడ్వెంచర్‌గా హరిహర వీరమల్లు మూవీని తెరకెక్కిస్తున్నారు. రెండు పార్టులుగా రానుండగా.. క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. తొలి పార్ట్ ఈ నెల 12 విడుదల కానున్నది. ఇప్పటికే మూవీకి సంబంధించిన పాటలు విడుదలవగా.. భారీ స్పందన లభిస్తున్నది. భారీ బడ్జెట్‌తో వస్తున్న ఈ మూవీపై అభిమానుల్లో భారీ అంచనాలున్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, పోస్టర్లు మూవీపై అంచనాలను పెంచేశాయి. ఈ మూవీలో పవన్ సరసన హీరోయిన్‌గా నిధి అగర్వాల్ నటిస్తున్నది. బాబీ డియోల్, సత్యరాజ్, జిషు సేన్ గుప్తా తదితరులు కీలక పాత్రలు పోషిస్తుండగా.. ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339